## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 22 మంగళవారం, ఏప్రిల్ 30, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8





జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 29: మే లో జరగనున్న ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో రాప్తాడు అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేయుచున్న ఈ.రవివర్మ కు కూలర్ గుర్తు నూ మరియు ఉంగుటూరు అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయుచున్న పుట్టా కుమార్ కు చెరుకు రైతు గుర్తును కేటాయించిన ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికల సంఘం

## నోటీసులకు భయపడేది లేదు: సిఎం రేవంత్



ఢిల్లీ పోలీసులకు తాను భయపడేది లేదని, బిజెపితో పోరాడే వారికే అమిత్ షా నోటీసులు ఇస్తున్నారని, సోషల్ మీడియాలో బిజెపిని ప్రశ్నించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రినైన తనకు, గాంధీ భవన్ నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇచ్చారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఈడీ, సిబిఐ, ఐటీ అధికారులు వస్తున్నారని సిఎం మండిపడ్డారు. తనకు నోటీసులు ఇచ్చేందుకు ఢిల్లీ పోలీసులు వచ్చారని, మోడీ ఇప్పటి వరకు విపక్షాలపై సిబిఐ, ఈడీని ప్రయోగించారన్నారు. ఈ ఎన్నికల్లో గెలిచేందుకు ఢిల్లీ పోలీసులను బిజెపి ప్రయోగిస్తుందని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.అమిత్ షా ఫేక్ వీడియో కేసులో ఢిల్లీ పోలీసులు సోమవారం సిఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ సోషల్ మీడియా నాయకులకు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలో సిఎం రేవంత్‌రెడ్డి కర్ణాటకలోని ఎన్నికల ప్రచారంలో ఉన్నారు. ఈ సందర్భంగా తాజా నోటీసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కర్ణాటకలోని ఎన్నికల ప్రచారంలో ఘాటుగా స్పందించారు.

## హరీశ్ రావు సవాల్‌కు రేవంత్‌రెడ్డి తోక ముడిచారు: కేసీఆర్

**ఖమ్మం పట్టణంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్డు షో**

**బీఆర్ఎస్ హయాంలో ఎక్కడ చూసినా వరికోతలు కనిపిస్తే ఇప్పుడు కరెంట్ కోతలు ఉన్నాయన్న కేసీఆర్**

**చాయ్ హెూటల్ వద్ద ఆగి... స్థానికుల సమస్యలు విన్న కేసీఆర్**



హరీశ్ రావు రాజీనామా లేఖతో వచ్చి సవాల్ చేస్తే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తోకముడిచారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎద్దేవా చేశారు. ఇచ్చంపల్లి ప్రాజెక్టును కట్టి మన గోదావరి నీళ్లను తరలించుకుపోయే కుట్ర చేస్తుంటే ముఖ్యమంత్రి నోరు ఎందుకు మెదపడం లేదని ప్రశ్నించారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఖమ్మం పట్టణంలో కేసీఆర్ రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... మన పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు ఆశ ఎక్కు వ అని, నా రాష్ట్రం... నా జిల్లా బాగుండాలని ఆరాటపడు తుంటారన్నారు. ఇంత ఎండను లెక్కచేయకుండా పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారన్నారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో ఎక్కడ చూసినా వరికోతలు కనిపిం చేవని... ఇప్పుడు కరెంట్ కోతలు కనిపిస్తున్నాయని విమర్శిం చారు. మన పాలనలో ఓ దశలో తెలంగాణలో పంటలు పంజా బ్‌ను తలదన్నేస్థాయికి పోయాయని... ఆ సమయంలో కేంద్రం మన వడ్లను కొనుగోలు చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ వారికి తెలంగాణ ఓట్లు కావాలి కానీ వారికి రైతు సమస్యలు పట్టవని ఆరోపించారు.

**చాయ్ హెూటల్ వద్ద ఆగిన కేసీఆర్**

కేసీఆర్ ఖమ్మం రోడ్డు షోకు వెళుతున్న సమయంలో మార్గమధ్యంలో ఎల్లంపేట స్టేజ్ తండా వద్ద చిన్న హెూటల్ వద్ద ఆగారు. అక్కడున్న వారు కేసీఆర్‌కు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. స్థానిక యువత కేసీఆర్‌తో సెల్ఫీలు దిగింది.

## కాంగ్రెస్ కోరుకుంటున్నది జరగనివ్వను: మోదీ

**మత రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ యత్నిస్తోందన్న మోదీ**

**ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల హక్కులను లాక్కునే ప్రయత్నం చేస్తోందని మండిపాటు**

**కాంగ్రెస్ దురుద్దేశాలను ప్రజలు అర్థం చేసుకోవాలని సూచన**



దేశంలో మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ యోచిస్తోందని... కాంగ్రెస్ కోరికను తాను నెరవేరబోనివ్వనని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ కు కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు మాత్రమే కావాలని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలు ప్రస్తుతం బీజేపీ వెంట ఉన్నాయని... అందుకే మైనార్టీలను ప్రసన్నం చేసుకునేందుకు మత రిజర్వేషన్ల గురించి మాట్లాడుతోందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల హక్కులను లాక్కునేందుకు కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం యత్నిస్తోందని అన్నారు. మన రాజ్యాంగం మతపరమైన రిజర్వేషన్లను అంగీకరించదని చెప్పారు. కర్ణాటకలో నిర్వహించిన ఓ సభలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ దురుద్దేశాలను ప్రజలు అర్థం చేసుకోవాలని మోదీ సూచించారు. అంబేద్కర్ ఇచ్చిన మీ హక్కును దోచుకునేందుకు కాంగ్రెస్ యత్నిస్తోందని చెప్పారు. పార్లమెంటులో ఎక్కువ మంది బీజేపీ ఎంపీలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన వారే ఉన్నారని అన్నారు. ఈ ర్యాలీలో మాజీ సీఎం యెడియూరప్ప, బీజేపీ అభ్యర్థులు గడ్డి గౌడర్, రమేశ్ జిగజినగి కూడా పాల్గొన్నారు.

## పోయేకాలం వచ్చినప్పుడు విలన్లందరికీ హీరోలు బచ్చాలుగానే కనిపిస్తారు: సీఎం జగన్



ఏపీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ఈ సాయంత్రం గుంటూరు జిల్లా పొన్నూరులో ఎన్నికల ప్రచార సభకు హాజరయ్యారు. చంద్రబాబు తనను ఒక బచ్చా అంటున్నాడని, పోయేకాలం వచ్చినప్పుడు విలన్లందరికీ హీరోలు బచ్చాలుగానే కనిపిస్తారని అన్నారు. నేను బచ్చా అయితే... నన్ను చూసి చంద్రబాబు ఎందుకు భయపడుతున్నాడు? నేను బచ్చా అయితే... నన్ను ఎదుర్కొనేందుకు ఎందుకు పొత్తులు పెట్టుకున్నాడు? అని సీఎం జగన్ ప్రశ్నించారు. నువ్వు నన్ను బచ్చా అంటున్నావు... కానీ నేను ఎన్నికలకు ఒంటరిగా వచ్చి ధైర్యంగా పోరాడుతున్నా అని స్పష్టం చేశారు. చంద్రబాబు అంత పుడింగి అయితే పొత్తులు లేకుండా సింగిల్ గా రావొచ్చు కదా అని సవాల్ విసిరారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఏం చేశాడో కూడా చెప్పుకోలేకపోతున్నాడని, చంద్రబాబు అంటే గుర్తుకువచ్చే పథకం ఒక్కటైనా ఉందా అని సీఎం జగన్ విమర్శించారు. నేను అమ్మ ఒడి, పెన్షన్లు, ఆసరా, చేయూత, వాహనమిత్ర వంటి పథకాలు తెచ్చాను... అలాంటివి నువ్వు ఎందుకు చేయలేకపోయావు? అని చంద్రబాబును ప్రశ్నించారు. గత ఎన్నికల్లో తమ మేనిఫెస్టోలో చెప్పిన వాటిలో 99 శాతం అమలు చేశామని, అంతకుముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తానని చెప్పాడు... చేశాడా? అని నిలదీశారు. ప్రజల్లో విశ్వసనీయత ఉన్న మీ బిడ్డ ప్రభుత్వంపై విలువలు లేని ఈ చంద్రబాబు ఎలా నోరుపారేసుకుంటున్నారో చూడండి అంటూ సీఎం జగన్ పొన్నూరు సభలో వ్యాఖ్యానించారు. "మీ బిడ్డ ఒంటరిగా వస్తున్నాడు. మీ బిడ్డను ఓడించడానికి చంద్రబాబు, ఆయనకు మద్దతుగా రెండు జాతీయ పార్టీలు, ఒక దత్తపుత్రుడు, ఒక వదినమ్మ, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 చేతులు కలిపాయి. వీళ్లలో ఎవరికీ పేదలకు మంచి చేసిన చరిత్ర లేదు. వీళ్లు ఒక కూటమిగా తయారై, ప్రతి ఇంటికీ మంచి చేసిన మీ జగన్ పై యుద్ధం చేస్తున్నారు. మీ బిడ్డ నమ్ముకున్నది ప్రజలనే. నా పొత్తు ప్రజలతోనే" అని సీఎం జగన్ పేర్కొన్నారు.

## కేజ్రీవాల్ అరెస్ట్‌తో ఆప్ ప్రభుత్వం స్తంభించింది: ఢిల్లీ హైకోర్టు



ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు అనంతరం ఆప్ ప్రభుత్వం స్తంభించిందని ఢిల్లీ హైకోర్ట్ వ్యాఖ్యానించింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు పున:ప్రారంభానికి సిద్దమవుతున్నా ఎలాంటి సదుపాయాలు లేవని, పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీకి ఇంకా చర్యలు తీసుకోలేదంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్య చేసింది. దేశ రాజధాని ఢిల్లీకి సీఎం అంటే నామమాత్రంగా ఉండడం కాదని, 24 గంటలపాటు అందుబాటులో ఉండాల్సిన అత్యంత ముఖ్యమైన పదవి అని పేర్కొంది. సీఎం అందుబాటులో లేని కారణంగా పిల్లలకు ఉచిత పాఠ్య పుస్తకాలు, మెటీరియల్, యూనిఫామ్‌లను దూరం చేయడం తగదని హైకోర్ట్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.



## వేముల ప్రతాప్ ను పరామర్శించినకాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనసముద్రం న్యూస్. అశ్వరావుపేట ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు వేళ్ళు విరిగి కొత్తగూడెంలో చికిత్స పొంది తన నివాసంలో విశ్రాంతిలో ఉంటున్న కాంగ్రెస్ మండల నాయకుడు వేముల ప్రతాప్ ను పరామర్శించి ధైర్యం చెప్పిన తుమ్మల యుగంధర్ రోడ్డు ప్రమాదం జరిగిన వివరాలను కనుక్కొని తను డాక్టర్ గా కొన్ని ఆరోగ్య సలహాలను తెలియజేశారు. ఎంపీ ఎలక్షన్ టైం లో ఇలా జరగడం దురదృష్టమని త్వరగా కోలుకొని రానున్న రోజుల్లో పార్టీ కోసం ఉత్సాహంగా పరుగులు తీస్తామని భరోసా కల్పించారు ఆయన పరామర్శతో వేముల ప్రతాప్ వారి కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు యుగంధర్ తో పాటు బండి భాస్కర్. కోఆప్షన్ సభ్యులు పాషా. మండల కాంగ్రెస్ నాయకులు మొగల్లపు చెన్నకేశవరావు. నార్లపాటి మహేష్. వేముల భగవన్నారాయణ. సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



## ప్రత్యేక అలంకరణలో వన దుర్గమ్మ దివ్యదర్శనం

జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 29, (పాపన్నపేట)మెదక్ జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాతకు అర్చకులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు, సోమవారం ఉదయం నుంచే ఆలయ అర్చకులు రావికోటి పార్థివ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి మంజీరా నది జలాలతో అభిషేకం చేసి పట్టు వస్త్రాలు వివిధ రకాల పూలు పండ్లతో ప్రత్యేకంగా అలంకరించి, మంగళ హారతి ఇచ్చారు వేరువేరు ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి మనదుర్గమ్మను దర్శించుకున్నారు



## పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ ను అత్యధిక మెజారిటితో గెలిపించాలి

### తాటికొండ సీతయ్య

### బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు

తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 29 జన సముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం లోని సూర్యతండా.. వెలుగుపల్లి.. కేశవాపురం.. కాశి తండా గ్రామాల్లో వచ్చేనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థి క్యామమల్లేష్ కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు అందుకోసం మే 3వ తేదీన తుంగతుర్తి మండల కేంద్రం లో మాజీ శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోడ్ షో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమం లో.... యాకూనాయక్.. మోహన్ లాల్ ఎం పి టి సి కవిత మల్లెపాక రాములు గుడిపాటి వీరయ్య యాకూబ్. శ్రీరంగం. తూము వెంకన్న వెంకటనర్సు వీరు నాయక్ గోపి నాయక్ సైదులు మీరసాబ్ తదితరులు పాల్గొన్నారు



## తుంగతుర్తిలో ఘనంగా రామరాజు విద్యాసాగర్ రావు వర్ధంతి వేడుకలు

### మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య

### జిల్లా నాయకులు గుండగాని కవిత రాములు గౌడ్

తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 29 జనసముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక పార్టీ కార్యాలయంలో రామరాజు విద్యాసాగర్ రావు వర్ధంతిని పురస్కరించుకొని సాగునీటి నిర్మాణరంగనిపుణులు అమరజీవి తెలంగాణ రాష్ట్ర సాధన లో మాజీ సీఎం కేసీఆర్ వెంట నడిచి కృష్ణాగోదావరి జలాలను తెలంగాణాకు ఏవిధంగా ఉపయోగం అనే విషయాన్ని శాస్త్రీయంగా తెలయచెప్పిన మహనీయుడని అన్నారు వారి వర్ధంతి సందర్భంగా కార్యాలయం లో చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన నాయకులు ఈ కార్యక్రమంలో..... తడకమళ్ల రవికుమార్. వెంకటేష్.. గోపగాని వెంకన్న. తూము వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ గడ్డమీద సహసలకు ప్రతీక రాణి శంకరమ్మ...చరిత్రకు ఆనవాళ్లు అలనాటి గడి కోటలు???

### నేటి తరం కోసం పాపన్నపేట సంస్థానాన్ని పరిపాలించిన రాణి శంకరమ్మ స్టోరీ?



జన సముద్రం న్యూస్,, ఏప్రిల్ 29, (పాపన్నపేట ) తెలంగాణ గడ్డ అంటే ధైర్య సహసాలకు ప్రతీక. చరిత్రలో ఈ గడ్డమీద ఎంతో మంది వీరులు.. వీర నారీమణులున్నారు. వారిని ఈ తరం యత్కి జనానికి తెలియజేయడానికి తమ ధైర్య సహసాలు, యుద్ధనీతి, శత్రువులకు అంతుచిక్కని వ్యూహాలతో ఎన్నో సాహస పోరాటాలు చేశారు. తమ రాజనీతితో ఎన్నో యుద్ధాలను గెలిచి చరిత్రలో నిలిచారు., అయితే కొందరు పాలకులు ఇలాంటి ధైర్యసహసాలు చూపిన వారిని స్మరించుకోకుండా.. తమకు అడ్డులేకుండా చేసుకోవడంతో పాటు వారి కీర్తిని చరిత్రలో లేకుండా చేశారు. అందులో రాణి శంకరమ్మ ఒకరు. మెదక్ జిల్లాలోని శంకరంపేట, పాపన్నపేట, సంగారెడ్డి, రాజంపేట గ్రామాలకు రాణి శంకరమ్మ ఆంథోల్ సంస్థానాన్ని పాలించిన వీరవనిత. ఈమె సంగారెడ్డి సమీపంలోని గౌడిచర్లలో 1702లో సంగారెడ్డి-రాజమ్మ దంపతులకు జన్మించింది. శంకరమ్మ బాల్యం నుంచి నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకుంది. ఇది గుర్తించిన తండ్రి సంగారెడ్డి ఆమెను వెన్నతట్టి ప్రోత్సహించారు. శంకరమ్మకు యుక్త వయస్సు వచ్చాక ఆంథోల్, సంస్థానాన్ని పాలించే రాజు నర్సింహ్మారెడ్డికి ఇచ్చి వివాహం చేశారు. నరసింహ్మారెడ్డి సంస్థానమైన ఆంథోల్‌లో సిద్ధిఖీ సోదురులు పనిచేస్తుండే వారు. రాజుకు నమ్మకంగా ఉంటూనే వెన్నుపోటుపొడిచి రాజ్యం కైవసం చేసుకోవాలనే నీచపు బుద్ధి వారిది. ఈ క్రమంలోనే ఒక రోజు రాజు నర్సింహ్మారెడ్డిపై విష ప్రయోగం చేసి అంతమొందించారు. భర్త నర్సింహ్మారెడ్డి మరణించిన వేదనలో రాణి శంకరమ్మ మునిగి ఉండగా.. అప్పటి నైజాం రాజు శంకరమ్మను మరాఠా పేశ్వాల పై యుద్ధం చేయాలని ఆదేశించారు. సామంత రాజ్యం కావడంతో తప్పని పరిస్థితుల్లో భర్త మరణించినా కంఠంలోనే దు:ఖాన్ని దిగమింగి యుద్ధానికి కత్తిదూసిందిమరాఠా పేశ్వాలను మట్టికరిపించి..రాణి శంకరమ్మ తన భర్త మరణానంతరం ఆంథోల్ సంస్థానాన్ని పాలించింది. తన రాజ్యంలో ప్రజలను కన్నబిడ్డలుగా చూసుకునేది. ప్రజలకు ఏ కష్టమొచ్చినా రాణి శంకరమ్మ ఉందనే ధైర్యంతో నేరుగా దర్బార్ తలుపులు తట్టి సమస్యను విన్నవించేవారు. అంతలా ఆమె పాలన సాగింది. ఇదిలా ఉండగా నిజాం రాజు ఆదేశంతో మరాఠా పేశ్వాలపై యుద్ధానికి దిగింది. మరాఠా పేశ్వాల సైన్యం ఆరవీరభయంకరంగా ఉండేది. అయినా ఏమాత్రం వెనుకంజ వేయకుండా ధైర్యసహసాలతో యుద్ధ కథనరంగంలో సైరా అంది. జుట్టు- ముడివేసీ, కాశేబోశి, కొంగు నడుం గట్టి, కత్తి పట్టి కదనాన కాలుదువ్వింది. ఆరు వేల అశ్విక దలం, వేలాది కాల్బలం (ఏనుగులు) తో పేశ్వాలను, మట్టికరిపించి జయకేతనం ఎగురవేసి నిజాంరాజు చేత ఔరా నారీ అనిపించుకుంది. మరాఠా పేశ్వాలపై విజయం, సాధించినందుకు గుర్తుగా నిజాం రాజు ఆమెకు 'రాయభగీన్' అనే బిరుదుతో సత్కరించాడు.ధైర్యసహసాలకు ప్రతీక..రాణి శంకరమ్మ శత్రువుల పాలిట అపరకాళిక వలే దైర్య సాహసాలు ప్రదర్శించేది. ఏ సమస్యనైనా అవలీలగా, నేర్పుతో పరిష్కారం చూపేది. ఒక నాడు గౌడిచర్లలో చిరుత దాడి చేసి పశువులను చంపుతోందని ప్రజలు దర్బార్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే నేరుగా రంగంలోకి దిగిన శంకరమ్మ చిరుతతో కలబడింది. కర్రతిప్పటంలో ఆమెకు ఆమె సాటి. ఈ క్రమంలో చిరుతపై కలబడి చిరుతను మట్టి కరింపించింది. చిరుత గాండ్రిస్తూ మీద దూకినా ఏమాత్రం వెరువక కర్రసాముతో దాన్నిచితకబాది చంపేసిందిమెతుకు సీమ కీర్తి నలుదిశలా విస్తరణ..శంకరమ్మ 1764 లో సంస్థాన పాలన బాధ్యతలను చేపట్టి, తన పేరుతో శంకరంపేట, తండ్రి పేరుతో సంగారెడ్డి తల్లిపేరుతో రాజంపేట, సేనాపతి మీరెల్లి పాపాన్న పేరు మీద పాపన్నపేట గ్రామాలను నిర్మించి మెతుకు సీమను విస్తరించినది. శంకరమ్మ దత్తపుత్రుడే సదాశివరెడ్డి. శంకరమ్మ వయసు మీద పడగానే పాలనా బాధ్యతలు దత్తపుత్రుడైన సదాశివరెడ్డికి అప్పగించారు. ఆ రోజుల్లో నిజాం రాజు అలీఖాన్ దగ్గర మంత్రి మీరాలం పెత్తనం చెలాయించేవాడు. శంకరమ్మ తమ సంస్థానంలో మంత్రి మీరాలం సృష్టిస్తున్న అల్లర్ల గురించి కంప్లైయింట్ చేయడానికి వెళ్లి తిరిగివస్తుండగా మంత్రి మీరాలం సైనికులతో ఆమెపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. అప్పటికే వయస్సుపైబడి, వృద్ధురాలైన శంకరమ్మ మనస్తాపం చెంది కొంత కాలానికి (1774లో) చనిపోయింది. ఇదీ మన తెలంగాణ వీర వనిత రాణి శంకరమ్మ ప్రస్థానం.. నేటి తరం యువతరం తెలుసుకోవాల్సిన పురాతన విషయం. జన సముద్రం న్యూస్, మెదక్ స్టాపర్ ,(వేణుగోపాల్)

## ప్రచారంలో దూసుకపోతున్న. బిజెపి

జనసముద్రం. ప్రతినిధి పి శ్రీనివాస్:ఆమనగల్లు మున్సిపాలిటీ. పరిధిలోని గుర్రం గుట్ట. 186వ బూత్. పరిధిలో మే 13,2024 నాడు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బూత్ పరిధిలో బీజేపీ కార్యకర్తలు,మన ప్రియతమ భారత ప్రధాని నరేంద్ర మోడి.పాలనలో సాధించిన విజయాలను, భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలను ప్రతి ఒక్కరికి,ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తూ, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి .పోతుగంటి భరత్. ప్రసాద్. గెలిపించాలని కోరుతు బూత్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ . సినియర్ నాయకులు శ్రీశైలం యాదవ్.మాట్లాడుతూ. చిరు వ్యాపారాలు చేసుకునే వారికి ముద్ర యోజన ద్వారా 10 లక్షల వరకు ఉన్న రుణ సదుపాయాన్ని 20 లక్షల వరకు పెంచారన్నారు.ఆయుష్మాన్ భారత్ ద్వారా ప్రజలకు 5 లక్షల వరకు ఉచిత వైద్యం. అందిస్తున్నారన్నారు.పేద ప్రజలకు అతి తక్కువ ధరలో జనరిక్ మెడిసిన్స్ అందుబాటులోకి తెచ్చారన్నారు.ఇన్ని చేస్తున్న మన మోడీ మరోసారి ప్రధానమంత్రి అయితే దేశం మరింత అభివృద్ధి పథంలో ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు శ్రీశైలం యాదవ్. వెంకట్ రెడ్డి మల్లేష్ యాదవ్. ప్రకాష్ జి .రామ్ . నర్సింహ్మా .అశోక్. చంటి బ్రహ్మం. శ్రీను. తదితరులు పాల్గోన్నారు



## మతోన్మాద విచ్ఛినకర శక్తులను ఓడించి ప్రజల గొంతుగా నిలుస్తున్న సిపియం అభ్యర్థి యండి జహంగీర్ ను గెలిపించాలి:సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జె వెంకటేష్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్:-నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ చట్టసభల్లో ప్రజల పక్షాన పోరాడేందుకు సిపిఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి గెలిపించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జె.వెంకటేష్ గారు అన్నారు.సోమవారం రోజున స్థానిక బీబీనగర్ సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యాలయంలో మండల కమిటీ సభ్యులు ఎస్ డి.ఉమర్ అధ్యక్షతన మండల ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జె.వెంకటేష్ హాజరై మాట్లాడుతూ బిజెపి అధికారం చేపట్టాక కార్పోరేట్లకు,బడా పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి కార్మికవర్గాన్ని అగాదంలోకి తోసిందన్నారు.నూతన లేబర్ చట్టాలను తీసుకువచ్చి కార్మికుల జీవితాలపై దాడి చేస్తూందన్నారు.మతం పేరుతో మనుషుల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడకుండా అనైక్యతను పెంచి పోషిస్తుందన్నారు. మళ్ళీ బిజెపి ప్రభుత్వం దేశంలో అధికారం చేపడితే భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూందన్నారు. నిత్యం ప్రజల పక్షాన నిలబడి అనేక పోరాటాలు నిర్వహిస్తు అనేక ప్రజా,కార్మిక ఉద్యమాలకు సారధ్యం వహించిన భువనగిరి పార్లమెంటు సిపియం అభ్యర్థి యం.డి జహంగీర్ ను ప్రజలు అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.సబ్బండవర్గాల గొంతుకగా పార్లమెంటుకు పంపాలంటే సిపియంకు ఓటు వేయాలని అన్నారు.నిబద్ధతగా గత ముప్పై ఐదు సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాలకు



సారధ్యం వహిస్తు అనేక ప్రజా పోరాటాలకు మద్దతుగా నిలిచిన జహంగీర్ గెలుపు ప్రజల గెలుపుగా అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాలడుగు భాస్కర్, కొండమడుగు నర్సింహ,శోభన్ నాయక్,మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,కార్యదర్శివర్గ సభ్యులుసందెల రాజేష్,టంటం వెంకటేష్,ఎరుకల భిక్షపతి,మండల నాయకత్వం పాల్గొన్నారు.

## బిజెపి ఇంటింటి ప్రచారం



జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 29, (పాపన్నపేట) పాపన్నపేట మండల పరిధిలోని అన్నారం గ్రామంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు అనంతరం బిజెపి మాజీ మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ మాట్లాడుతూ గ్రామాలలో బిజెపికి అపూర్వస్పందన లభిస్తుందని మళ్లీ దేశ ప్రధాని మోదీ అని ఆయన తెలిపారు ఈసారి మెదక్ గడ్డపై బిజెపి జెండా ఎగరవేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు



## ఈనెల 30 నపదవ తరగతి ఫలితాలు విడుదల

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 29 ఏప్రిల్ తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 30వ తేదీన 10వ తరగతి ఫలితాల (TS 10th Results)qT విడుదలకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఈనెల 30న ఉదయం 11 గంటలకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో పరీక్షల ఫలితాలను ఆ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం విడుదల చేస్తారు.తెలంగాణ రాష్ట్రంలో సుమారు 5 లక్షల మందికి పైగా (విద్యార్థినీ, విద్యార్థులు) పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యారు.



## సంగారెడ్డిలో చిరు వ్యాపారులను కలిసిన నీలం మధు

జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 29, పటాన్చెరువు:మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు సోమవారం సంగారెడ్డి జిల్లా కేంద్ర లోని మార్కెట్లో ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ చైర్మన్, సంగారెడ్డి డిసిసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి తో కలసి ఉదయం మార్కెట్కు చేరుకున్న నీలం మధు చిరు వ్యాపారులను పలకరించారు. ఈ సందర్భంగా ఆయన కూరగాయలు, పండ్లు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారులు వారి సాధక బాధలను నీలం మధుతో చెప్పుకున్నారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలు వినియోగించుకుంటున్నారా? అని నీలం మధు వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత మరిన్ని సంక్షేమం పథకాలు అమలుకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈ ఎన్నికలలో తనను అధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జార్జ్, కిషన్ ఆంజనేయులు, ఉదయభస్కర్, కిరణ్ గౌడ్, లక్ష్మణ్, సంతోష్, సతీష్, యాదగిరి పాల్గొన్నారు.



## పెద్దమ్మ తల్లి పట్నాలలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే సత్యం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):మండల కేంద్రంలోని ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి పట్నాలలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కాంగ్రెస్ శ్రేణులతో కలసి పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులసంఘాల ఆధ్వర్యంలో జరుపుకుంటున్న ఈ పండుగ ఐకమత్యాన్ని, భక్తి భావాన్ని చాటుతుందన్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో చొప్పదండి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆయనవెంట మండల కాంగ్రెస్ నేతలు ముదిరాజ్ కులపెద్దలు పాల్గొన్నారు.



## గ్రామం నుంచి వివిధ గ్రామాలలో స్థిరపడ్డ ఫ్రెండ్స్ అందరూ పుట్టిన గ్రామానికి ఏదో ఒకటి సహకరించాలని గేట్ టుగేదర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 29 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోటగడ్డ గ్రామం లో కోటగడ్డ గ్రామం కొన్ని ఏళ్ల నుంచి వివిధ జిల్లాలో గ్రామాలలో స్థిర నివాసం ఉంటూ ఉన్నవారు అందరూ కలిసి పుట్టిన గ్రామానికి ఏదో ఒక సహకారం చేయాలని గేట్ టుగేదర్ చేసుకున్నారు దాదాపు 25 నుంచి 30 మధ్యలో ఈ కార్యక్రమాన్ని పాల్గొన్నారుఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మాట్లాడి తమ తమ అభిప్రాయాలు వెల్లబుచ్చారు ధన్యవాదములు ఇది పార్టీల కోసం ఈ ప్రోగ్రాం కాదు, అందరి మన గ్రామం కోసం ఒక తొలి అడుగు..చెడును చెవిలో చెప్పాలి..మంచినీ అందరి ముందు చెప్పాలి మన గ్రామం లో ఏ ఏ విషయాలపై ఎంతమంది స్పందించారో ఇప్పుడు తెలుసుకుందాం 1, మన గ్రామం లో ఫక్షన్ హాల్ కట్టాలి అనీ దానికి గురించి ఎక్కువా మంది వివరించారు దాతలు వీరగంట్ల సైదులు ఒక లక్ష రూపాయలు ఇస్తా అని దొంతు పురుషోత్తం ఒక లక్ష రూపాయలు ఇస్తా అని మరియు మిగితా దాతలు కూడా ముందుకూ వస్తా అని చెప్పడం జరిగింది ఇంకా ఏది ఎక్కువా ఉపయోగం ఉంటుందో దాని గురించి వివరించడం జరిగింది ప్రతి ఒక్కరూ వాళ్ల వాళ్ల అభిప్రాయాల సేకరణ ఇవ్వవలలిసింది గా మనవి ఇది ఒక్కరి తొ కాదు చేయి చేయి కలుపుదాం మంచి కార్యక్రమం కోసం ముందుకూ సాగుదాం



## నూతన వధూవరులను ఆశీర్వదించిన సూత్రపు రాజు యాదవ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 29తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ యాదవ మహాసభ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు మేకల శేషు బాబు యాదవ్ %డ% శ్రీ ప్రసన్నల వివాహవేడుకకు హాజరైన తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్ నూతన వధూవరులను దీవించడం జరిగింది ఈ యొక్ కార్యక్రమంలో యాదవ విలేకరుల సంఘం అధ్యక్షులు మధు యాదవ్,టి వై ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు గుండ్ల రాకేష్,యాదవ్ జక్కుల వెంకట్ యాదవ్, రేఖ అశోక్ యాదవ్, నూకల రాకేష్ యాదవ్, ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొనడం జరిగింది...



## బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలు

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 29 ఏప్రిల్ కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో గల జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు ఆ పార్టీ కి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.సోమవారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ప్రణవ్ బాబు అంబాల రాజుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా అంబాల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను ప్రతి గడపగడపకు చేరేందుకు కరీంనగర్ లోక్ సభ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు గెలుపు కోసం తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్లపెల్లి నాగరాజు,ఎగేటి సదానందం, మ్యాకమల్ల అశోక్, ఇనుగాల సతీష్, చిన్నవేన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ నియోజకవర్గంలో..నీలం మధు ఎన్నికల ప్రచారం

### కిక్కిరిసిన.. కుకున్నరపల్లి

### భారీగా తరలివచ్చిన ప్రజలు

### నీలం మధుని గెలిపించి, బుద్ధి చెప్పాలి

### కుకున్నరపల్లి సభలో మంత్రి సురేఖ



జనసముద్రం న్యూస్: ఏప్రిల్ 29 పటాన్చెరు:రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి, పార్లమెంట్ ఇంచార్జి కొండా సురేఖ, ఎంపీ అభ్యర్థి నీలం మధు, మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జి నర్సిరెడ్డి, దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి అభ్యర్థి రోడ్ షోమెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గంలోని కుకున్నరపల్లి జనసంద్రంతో కిక్కిరిసిపోయింది. కొండపాక నుంచి బయలుదేరి కుకున్నరపల్లికి చేరుకున్న రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి, పార్లమెంట్ ఇంచార్జి కొండా సురేఖ, ఎంపీ అభ్యర్థి నీలం మధు, మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జి నర్సిరెడ్డి, దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మెదక్ డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మాజీ పౌసింగ్ కార్పొరేషన్ భూ%శీ%రెడ్డి తదితరులకు పార్టీ నాయకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి నీలం మధు నెత్తిన తలపాగ ధరింపజేసి, ఘనంగా సన్మానించారు. మంత్రివర్యులు కొండా సురేఖ ఎంపీ అభ్యర్థి నీలం మధుతో కలిసి ప్రచార రథంలో అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం



కుకున్నరపల్లిలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అంక్ష , మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , పార్టీ ముఖ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. హరీష్ రావు రాజీనామా చేయకుంటే ఘేరావే... మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానంటున్న అతను తన రాజీనామాతో సిద్ధంగా ఉండాలని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంద్రాగస్టు లోపే రైతులకు రెండు లక్షల రుణమాఫీని చేయడం ఖాయమని పేర్కొన్నారు. కుకున్నరపల్లిలో నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామా చేసేంతవరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ అతన్ని ఘేరావ్ చేస్తామని పేర్కొన్నారు. ఇకపోతే గత ముఖ్యమంత్రి కి బుద్ధి చెప్పాలంటే, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న సీఎం గజ్వేల్ నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్నారు ఇక్కడి ప్రజల పట్ల ఆయనకు ఎంత మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు.బిఆర్ఎస్, బిజెపిలో ఒక్కటేనని స్పష్టం చేశారు. ఎన్నికల్లో మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకునేందుకు ముందుకు వస్తున్నారని విమర్శించారు. వారి మాటలు నమ్మి మోసపోతే బ్రిటిష్ పాలనను చూడాల్సి వస్తుందన్నారు. ఒక్కసారి ఆలోచన చేసి, పేదల అభ్యున్నతికి పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందిరా హయంలోనే అభివృద్ధి ఎంపీ అభ్యర్థి నీలం మధుప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ హయాంలోనే మెదక్ ప్రాంతం అభివృద్ధి జరిగిందని, ఎంతోమందికి ఉపాధి అవకాశాలు దక్కాయని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు అన్నారు. కుకున్నరపల్లిలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. తనను గెలిపిస్తే నియోజకవర్గాల వారీగా జాబ్ మేళా నిర్వహించి, యువతకు ఉపాధి కల్పిస్తానని చెప్పారు, అలాగే కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులను తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా ఓటర్లకు హామీ ఇచ్చారు.



## 4 నెలల కాంగ్రెస్ పాలనాలో హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం అయింది

### నియోజకవర్గ నాయకులు తడకమల్ల రవికుమార్

తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 29 జన సముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశంలో నాయకులు తడకమల్ల రవికుమార్ మాట్లాడుతూ.....తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలకు ఇస్తానన్న 6 గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు తడకమల్ల రవికుమార్ అన్నారు శుక్రవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలను రైతులను మరోసారి మోసం చేసి ఓట్లు వేయించుకోవడానికి ఆగస్టులో రైతు రుణమాఫీ చేస్తానని బూటకపు వాగ్దానాలు చేస్తున్నారని మీరు ఎన్ని హామీలు ఇచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని 120 రోజుల పాలనలో ఒక ప్రభుత్వం పై ఇంత వ్యతిరేకత రావడం దేశంలోనే ఇదే మొదటి సారి అని పేర్కొన్నారు



## పెద్దమ్మ తల్లి పట్నాలలో పాల్గొన్న బండి సంజయ్

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి మండల కేంద్రంలోని ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి పట్నాల లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ బిజెపి శ్రేణులతో కలిసి పాల్గొని అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ముందుగా దేవాలయానికి విచ్చేసిన బండి సంజయ్ కుమార్ కి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో స్వాగతం పలికి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బినవెని వెంకటేశం పిట్టల వెంకటేష్ బీజేపీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ చేపూరి సత్యనారాయణ పెరుక శ్రావణ్ రాజన్నల రాజు, మంద శ్రీరామ్ మంద అంజయ్య చిల్ల శ్రావణ్ ఎలిగేటి వికాస్ ఉతర్ల సందీప్ చల్ల అనూష్ జీట్ట కుమార్ తాడురి రామక్రిష్ణ సమరసింహారెడ్డి రెడ్డి సుధాకర్ గుండేటి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## బీరప్ప పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిఆర్ఎస్ నేతలు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం అనంతారం గ్రామంలో బీరప్ప పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్, భువనగిరి మాజీ శాసనసభ సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి,ఆలేరు మాజీ శాసనసభ సభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్,రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,జెడ్పిటిసిలు మరియు మండల నాయకులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే కడియం శ్రీహరిని,వరంగల్ ఎంపీ అభ్యర్థి కావ్యని మర్యాదపూర్వకంగా కలిసిన తీన్మార్ మల్లన్న,ఆంజనేయులు గౌడ్

భువనగిరి జిల్లా ఏప్రిల్.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని %డ% వరంగల్ ఎంపీ అభ్యర్థి కావ్యని మర్యాదపూర్వకంగా కలిసిన తీన్మార్ మల్లన్న,యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్.తీన్మార్ మల్లన్నను పట్టభద్రుల ఎన్నికల్లో గెలవాలని కాంక్షించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి.



## ప్రజలను భయపెడుతున్న ప్రజలు

జనసముద్రం న్యూస్ మునగాల మండల ప్రతినిధి ఏప్రిల్ 29మునగాల:సూర్యాపేట జిల్లా మునగాల మండలం రేపాల- విజయరాఘవాపురం గ్రామాల పొలిమేరల వద్ద ప్రజలను ప్రజలే భయపెడుతున్నారు.ఈ రెండు గ్రామాల పొలిమేర వద్ద బుధవారం,శనివారం వచ్చిందంటే చాలు అర్ధరాత్రి ఏదో ఒక కారణం చేత రకరకాల వస్తువులు,పాత గుడ్డలు,నిమ్మకాయలు, పసుపు,కుంకుమ,నల్లకోడి, గుడ్లు,కొబ్బరికాయలు మూట గట్టి నడి రోడ్డుపై పెట్టడంతో రాత్రి పూట వచ్చే వారు వాటిని చూసి భయపడి లేని రోగాల బారిన పడుతున్నారని,కొంత మంది పక్కకు తప్పుకునిపోయే క్రమంలోరోడ్డు పక్కకు వెహికిల్ దుసుకొనిపోయి ప్రమాదాల బారిన పడ్డారని ఆవేదన చెందుతున్నారు.కుటుంబంలో వచ్చే అనేక రకాల సమస్యలకు,ఆరోగ్య సమస్యలకు కారణం ఏవో అతీతశక్తులు కారణమని భావించి కొంతమంది దొంగ స్వాములు,బాబాలు,మాతలు చేప్పే మాటలు నమ్మి,వారికి వేలల్లో డబ్బులు ముట్టజెప్పి, అజ్ఞానంతో ఈ విధమైన చర్యలకు పాల్పడుతూ, మూఢత్వం,మూర?త్వం,అజ్ఞానంతో సాటి ప్రజలను ప్రజలే ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోతున్నారు.సమస్యలు ఉంటే సరైన సంబధిత నిపుణులను సంప్రదించి పరిష్కారం చేసుకోవాలి కానీ,ఈ విధంగా మంత్రాలకు చింతకాయలు రాలవనే విషయాన్ని ప్రజలు గ్రహించాలని,మంత్రగాళ్ళ మాటలు నమ్మి సమస్యలు ఇంకాస్త పెద్దవి చేసుకొని, ఆర్థికంగా,ఆరోగ్య పరంగా మరిన్ని ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని పలువురు సూచిస్తున్నారు.అలాగే బుధవారం,శనివారం రాత్రి 12 దాటినా తర్వాత అర్ధరాత్రి వేళల్లో ఈ తంతు ఎక్కువగా జరుగుతున్న కారణంగా ఇలాంటి నకిలీ మంత్రగాళ్ళ ఆటలు కట్టించేందుకు పోలీసులు ఆ సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహించి ప్రజలకు భరోసా కల్పించాలని,అలాగే మండల అధికార యంత్రాంగం ఇలాంటి మూఢ నమ్మకాలపై గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలని కోరుతున్నారు.

# జమ్మికుంట జన జాతర సభను విజయవంతం చేయాలి

## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 29 ఏప్రిల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా రేపు కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గారికి మద్దతుగా జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న జన జాతర సభకు ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు భారీగా తరలిరావాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.జమ్మికుంట డిగ్రీ కాలేజీ మైదానంలో సభ ఏర్పాట్లను హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ మోడీ చేస్తున్న అవినీతికి వ్యతిరేకంగా ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలి. 10 సంవత్సరాల నుండి ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆస్తులు గుంజుకుంటుంది అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.పదేళ్లుగా బీజేపీ ప్రభుత్వమే కదా దేశ సంపదను దోచుకుంటుంది అని తెలిపారు.మోడీ గారు 10 సంవత్సరాల నుండి దేశంలో అవినీతితో నింపి మళ్లీ ఓటు వేయమని అడుగుతున్నారు. ఇక్కడ గెలిచిన వ్యక్తి కూడా ఐదు సంవత్సరాల నుండి ఇక్కడి ప్రజలకు చేసింది ఏమీ లేదు.కాబట్టి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతున్నాము. నిన్న కరీంనగర్ వచ్చిన కేటీఆర్ గారు ఓటమి భయంతో ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. మీ అహంకారంతోనే ప్రజలు మిమ్మల్ని గద్దెని దింపారు అయినా ఇంకా బుద్ధి రాలేదు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి



వెలిచాల రాజేందర్ రావు గారు మీకంటే ముందు నుండే రాజకీయాల్లో ఉన్నారు అది తెలుసుకో కేటీఆర్ అని అన్నారు.2004లో చొప్పదండి నియోజకవర్గం నుండి పోటీ చేయమని చెప్పి వెలిచాల రాజేందర్ రావు గారికి బీఫారం ఇవ్వకుండా మోసం చేసింది మీ నాన్న కెసిఆర్.బిఆర్ఎస్ నాయకులు ఓటమి భయంతో తప్పుడు ప్రచారం చేస్తున్నప్పటికినీ కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందని తెలిపారు.దేవుడి పేరుతో రాజకీయం చేస్తున్న బీజేపీ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు.

# ఏడుపాయల టెంపుల్‌లో ప్రైవేట్ వ్యక్తులదే రాజ్యం..,???వసతి పేరుతో భక్తుల నిలువు దోపిడీ?

జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 29, (పాపన్నపేట )ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల వనదుర్గాభవానీ ఆలయానికి వెళ్లే భక్తులు దోపిడీకి గురవుతున్నారు. ఆలయంలో భక్తుల రద్దీకి సరిపడ వసతి, సౌకర్యాలు లేకపోవడంతో ప్రైవేటు వ్యక్తులు తాత్కాలిక సౌకర్యాలు కల్పిస్తూ పెద్ద మొత్తంలో డబ్బులు దండుకుంటున్నారు. ఆలయ అధికారులు వాళ్లకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి తెలంగాణరాష్ట్రంలో రెండవ అతిపెద్ద దేవస్థానంగా ప్రసిద్ధికెక్కింది ఏడుపాయల వన దుర్గాభవాని దేవాలయం మెదక్ జిల్లాలోని పాపన్నపేటమండలం నాగ్సన్పల్లి గ్రామ పంచాయితీ పరిధిలో పచ్చని అడవి మధ్యలో సహజసిద్ధంగా ఉన్నటువంటి రాతి నిర్మాణాల మధ్య ఈ ఆలయం నిర్మించబడినది. శక్తిస్వరూపిణి కనకదుర్గకు అంకితమిచ్చిన దేవాలయం ప్రసిద్ధిగాంచింది. మంజీరానది ఏడు పాయలుగా విభజించి కొండల మధ్య ప్రవహిస్తూ ఉండటం వల్లనే ఈ దేవాలయానికి ఏడుపాయల వనదుర్గ భవానీ మాత ఆలయం అని పేరు వచ్చింది. భక్తులు అత్యంత మహిమాన్విత ప్రదేశంగా కొలిచే ఈ ఆలయంలో ఇప్పుడు ప్రైవేటు వ్యక్తుల దోపిడీ మరింత పెరిగిపోయింది. అమ్మవారి దర్శనం కోసం ఎక్కడెక్కడి నుంచో వచ్చే భక్తులతో నిత్యం దేవాలయం కళకళలాడుతూ ఉంటుంది.భక్తులకు అసౌకర్యం?ముఖ్యంగా ఆదివారం, మంగళవారం, శుక్రవారాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. భక్తులు సమర్పించే కానుకలతో పాటు మొక్కులు, తలనీల ద్వారా ఆలయానికి ఏటా సుమారు రూ. 4 కోట్ల నుంచి 5 కోట్ల వరకు ఆదాయం సమకూరుతుంది. ఇంతటి విశిష్టత కలిగిన ఆలయంలో సరైన సౌకర్యాలు, భక్తులకు వసతులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఆదివారం వస్తే చాలు భక్తులు పడే ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉంటాయి( దుర్గమ్మ గుడిలోనే దోపిడీ)వసతుల పేరుతో దోపిడీ ..సరైన టెంట్లు, షెడ్లు వేయకపోవడంతో ఆలయ ప్రాంగణంలోని చెట్ల నీడ, ఖాళీ స్థలాలే భక్తులకు దిక్కుగా మారుతున్నాయి. ఈ ఆలయ ప్రాంగణంలో చిన్నవి, పెద్దవి మొత్తం కలిపి 40 సత్రాలు ఉన్నాయి. అవన్నీ దాతలు నిర్మించినవే కావడం విశేషం. రోజు మాములుగా ఉండే ఆలయంలో ఆదివారం మాత్రం సత్రాలకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. భక్తులు 2-3నెలల ముందే బుక్ చేసుకుంటారు. సత్రాల్లో రూమ్‌లు దొరకని భక్తులు కాళీ స్తలాల్లో టెంట్లు తీసుకొని వంట చేసుకొని అమ్మవారి దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణమవుతున్నారు ప్రైవేట్ వ్యక్తులదే రాజ్యం..??ఆలయ ప్రాంగణంలోని కాళీ స్తలాల్లో భక్తులు వేసుకునే టెంట్లకు ప్రైవేటు వ్యక్తులు పెద్ద మొత్తం డబ్బులు వసూలు చేస్తున్నారు. ఒక్కొక్కరి దగ్గర నుండి 1200-1300 రూపాయలు వసూలు చేస్తున్నారు. భక్తులు ఆరు బయట వంట-వార్పు చేసుకునే వాళ్ల దగ్గర డబ్బులు వసూలు చేసే వ్యక్తులు ఆలయ సిబ్బంది కాదు..గ్రామపంచాయితీ పరిధిలోని వ్యక్తులు కాదు. అంత పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించలేని భక్తులు చెట్ల కింద కాళీ స్తలాల్లో సేద తీరుతూ అక్కడే



వంటా- వార్పు చేసుకుంటున్నారు.మంచినీటికి కష్టాలే..??వంటా-వార్పు సంగతి ఇలా ఉంటే ఆలయంలోని కుళాయిలు, మంచినీటి ట్యాంకులు, చేతి పంపులు అపరిశుభ్రంగా ఉండటంతో ఆలయానికి వచ్చే భక్తులు వాటిని తాగేందుకు సాహసించడం లేదు. భక్తుల అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని లీటర్ మంచి నీళ్ల బాటిల్‌పై పది రూపాయలు అధికంగా వసూలు చేస్తూ భక్తుల జేబులకు చిల్లిపెడుతున్నారు. ఇక అమ్మవారికి తలనీలాలు సమర్పించుకునేందుకు వచ్చిన భక్తులు ఆలయం దగ్గర కేశఖండన లేకపోవడంతో చెట్ల కిందనే తలనీలాలు సమర్పించుకోవాల్సిన దుస్థితి భక్తులకు కలుగుతోంది.పట్టించుకునే నాధుడేడి%ా ఎంతో విశేషత, ప్రాముఖ్యత కలిగిన ఈ వనదుర్గాభవాని ఆలయంలో సౌకర్యాలు లేకపోవడంతో భక్తుల అవసరాల్ని అడ్డుపెట్టుకొని ప్రైవేటు వ్యక్తులు భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఇదేంటని ఏడుపాయల టెంపుల్ ఈవోని ప్రశ్నిస్తే ఇది తమ దగ్గర విధులు నిర్వహించే సిబ్బంది గాని కాంట్రాక్ట్ వర్కర్లు కాని భక్తుల దగ్గర డబ్బులు వసూలు చేయడం లేదని..ఒకవేళ అలాంటిది ఏమైనా ఉంటే భక్తులు తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే వారిని విధుల నుంచి తొలగిస్తామని బదులిచ్చారు. మరి ప్రైవేటు వ్యక్తులు దర్జాగా టెంపుల్ దగ్గరకు వచ్చి భక్తులను దోచుకుంటుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నకు మాత్రం సమాధానం ఇవ్వలేకపోతున్నారు ఆలయ అధికారులు

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ క్యాంపులు

## డాన్స్, కరాటే, మరియు పాలిటెక్నిక్ కోచింగ్

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:29దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము నందు ప్రతి సంవత్సరం సమ్మర్ క్యాంపులు నిర్వహించడం జరుగుతున్నది. అదే విధంగా ఈ సంవత్సరం మే 1బి5బి2024 తేదీ నుండి ఉచిత సమ్మర్ క్యాంపులు ప్రారంభం అగును. కావున ప్రతి ఒక్కరూ ఈ యొక్క సదా అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, మా వద్ద నేర్చుకున్న విద్యార్థి, విద్యార్థినీలు జాతియ అంతర్జాతీయ స్థాయిలో వెళ్లడం గెలుపొందడం ఎన్నో విజయాలు సాధించినారు. మా యొక్క దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ సర్టిఫికెట్ రిజర్వేషన్ కలదు. ఈ మండుతున్న ఎండలలో పిల్లలు బయట తిరగకుండా ఒకటే చోట ఉండాలన్నా కూడా ఇది మంచి అవకాశం! మీ పిల్లలు శారీరికంగా మానసికంగా దృఢంగా ఉండాలంటే క్రీడలలో కానీ డ్యాన్స్ లో కానీ మాస్టర్ ఆర్ట్స్ లో కానీ ప్రతిరోజు నేర్చుకుంటే ఎంతో యాక్టివ్గా పిల్లలు ఉంటారు. పాలిటెక్నిక్ కోచింగ్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ దేవరకొండ వారి సౌజన్యంతో కోచింగ్ ఇవ్వబడును. ఇంకా వివరాలకు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు కలవగలరు. ఫోన్ నెంబర్స్ అధ్యక్షుడు ఎన్ వి టి సెల్ నెంబర్ 9440433985, రాజ్ కుమార్ రెడ్డి 9908143543, డాన్స్ మాస్టర్ జగన్ నెంబర్ 9603166426, కరాటే మాస్టర్ శ్రీను నెంబర్ 6303616387. ఉచిత కోచింగ్ కొరకు ఈ





నంబర్లకు సంప్రదించండి

# కాంగ్రెస్ పార్టీ ఎంపీ నామినేషన్ అభ్యర్థి వెలిశాల రాజేందర్రావు

## గంభీరావుపేట్ రోడ్ షో



జన సముద్రం..న్యూస్..ప్రతినిధి. ఏప్రిల్ 29, రాజన్న సిరిసిల్ల జిల్లా న్యూస్, గంభీరావుపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో భాగంగా రోడ్ షో నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా వెలిశాల రాజేందర్రావు రావడం జరిగింది కాంగ్రెస్ పార్టీ గౌరవ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది మండల అధ్యక్షుడు అమిత్ జిల్లా ఉపాధ్యక్షులు కొమురిశెట్టి తిరుపతి కేకే మహేందర్ రెడ్డి సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్ గారు మరియు మండలంలోని గౌరవ సభ్యులు విలేజి కార్యకర్తలు మండల కార్యకర్తలు జిల్లా కార్యకర్తలు రావడం జరిగింది గంభీరావుపేట్ రోడ్ షో భాగంగా



ఎంపీ బండి సంజయ్ పై వి రుచుక పడడం జరిగింది ఎంపీ పందు నిధులను సక్రమంగా వినియోగించలేకపోయారని ఎటువంటి డెవలప్మెంట్ చేయలేకపోయారని ఎంపీ నిధులను ఖర్చు పెట్టలేకపోయారని పబ్లిక్కు సేవలు అందించలేకపోయారని మాట్లాడడం జరిగింది బిజెపి పార్టీ హిందూ దేవాలయంలో గుళ్లను కాపాడే దిశగా పనిచేస్తుందని చెప్తూ హిందూ దేవాలయాలు హిందూ సంస్కృతిని నిర్లక్ష్యం చేశాడని విమర్శించడం జరిగింది కరీంనగర్ జిల్లాలోని కొండగట్టు వేములవాడ మండలంలోని రామాలయం భీముని మల్లారెడ్డిపేట వీరాంజనేయ దేవస్థానం పట్టించుకోలేకపోయారనిఎటువంటి సేవలు కూడా చేయలేకపోయారని హిందూ పేరుతో చెప్పుకుంటూ హిందువులను మోసం చేస్తూహిందువుల పేరు జపం చేస్తున్నారని బండి సంజయ్ పై ఫైర్ అయ్యారు హిందూ మనోభావాలు దెబ్బతిశాడని హిందూ దేవాలయాలకు ఖర్చుపెట్టి డబ్బులు వివరాలు కోరడం జరిగింది ఎంపీ పాండు నిధులు ఎంతవరకు ఖర్చు పెట్టారని కాంగ్రెస్ పార్టీ ఎంపీ నామినేషన్ వేసిన అభ్యర్థిగా వెలిశాల రాజేందర్ రావు కాంగ్రెస్ పార్టీ తరపున నిలదీయడం జరిగింది



## ఘనంగా మైనారిటీ జిల్లా అధ్యక్షులు సలీం జన్మదిన వేడుకలు

దామరచర్ల మండలం.ఏప్రిల్ 29.(జనసముద్రం న్యూస్):కుందూరు రఘువీర్ రెడ్డి ప్రధాన అనుచరులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైనారిటీ జిల్లా అధ్యక్షులు సలీం జన్మదిన వేడుకలు మిర్యాలగూడ పట్టణంలో నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘు వీర్ రెడ్డి మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు.ఇట్టి సందర్భంగా మైనార్టీ నాయకులు సలీం తో కేక్ కట్ చేయించి వారికీ శుభాకాంక్షలు తెలియచేసారు.ఇట్టి కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలకూరి బాలు,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్,టౌన్ ప్రెసిడెంట్ గాయం ఉపేందర్ రెడ్డి,ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు ఆరిఫ్,కౌన్సిలర్ జలంధర్ రెడ్డి,పొదిల వెంకన్న,ఐఎన్ టియుసి అధ్యక్షులు చాంద్,మైనారిటీ మండల అధ్యక్షులు గౌస్,వార్డ్ ఇంచార్జి లు అబ్దుల్లా భాయ్,అలీం భాయ్,పర్వేజ్,రియలటర్ జానీ,జానకి రామ్, యువ నాయకులు మోసిన్,రఫీ, రహీం,ఇమ్రాన్ ,మధు, సురేష్,సల్మాన్, విజయ్, నాని,మొజ్,శివ కుమార్,రహమాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించిన:బిజెపి ఎంపీ అభ్యర్థి బూర

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.29)జనసముద్రం న్యూస్ భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ బిజెపి పార్టీ శ్రేణులతో కలిసి బొమ్మలరామారం మండలంలోని పలు గ్రామాలలో ప్రచారం చేపట్టారు.ఆయన మైలారం తండా ఉపాధి హామీ కూలీలను కలిసి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి తనకు ఓటు వేసి ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.దేశం రాష్ట్ర అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మార్వో.

జన్నారం జనసముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో సోమవారం రోజున మండలంలోని రేషన్‌డీలర్స్ అసోసియేన్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్వో రాజా మోహన్ చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ తిరుపతిరెడ్డి, బాదం పెల్లి రమేష్, డీలర్లు గుండా రమేష్ , పల్లె శ్రీధర్ వాణి, శ్రీనివాస్ , చింతగూడ డీలర్ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## మేడే గోడ పత్రిక ఆవిష్కరణ

(జన సముద్రం న్యూస్ చింతపల్లి మండలం) 138వ మేడే ను ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు.కార్మికులకు పిలుపునిచ్చారు . చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామం లో సోమవారం ఆయన మేడే గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడుతూ ..సంఘటిత ,అసంఘటిత రంగం పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యాన్ని అందించాలని ,సంవత్సరాలుగా పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు... చికాగో అమరుల నెత్తుటి రక్తమే మేడే అని ఆయన అన్నారు. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల ను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబరు కోడ్లను తెచ్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని, శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని ,ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండలకోశాధికారి సంబారి శంకర్ , వట్టి కోట శ్రీకాంత్ ,జిపి కార్మిక సంఘం నాయకులు జనార్ధన్, శేఖర్ ,ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు కుర్మేటి సైదులు, గోరటి రాజు, ఏకుల మహేష్ , కుర్మేటి నవదీప్ , కుర్మేటి తరుణ్, సుధాకర్ , గోరటి హరీష్ ,పవన్ ,బిక్షపతి ,లింగం, తదిరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్



## భువనగిరి శివాలయంలో ప్రత్యేక పూజలు



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ కేంద్రంలోని శ్రీ పచ్చలకట్ట చండి భువనేశ్వరి సోమేశ్వర ఆలయంలో అలాగే రెడ్డి వాడలోని భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలతో పాటు అన్న పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి అభిషేకంలో పాల్గొని పూలు,పండ్లు,ధూప దీప నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు.అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు.



## కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాము

ఎల్కతుర్తి ఏప్రిల్ 29 జన సముద్రం న్యూస్ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బిజెపి పార్టీ అభ్యర్థి బండి సంజయ్ గెలుపు కొరకై ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికిహుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ ముఖ్య అతిథిగా విచ్చేసి మందకృష్ణ ఆదేశాల మేరకు ఈ రాష్ట్రంలో దేశంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు మాదిగలను అణిచివేస్తూ మాదిగల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పి బిజెపి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ నీఅత్యధిక మెజార్టీతో గెలిపించి ఎస్సీ వర్గీకరణ చేస్తామని భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన మాటకు లోబడి బిజెపి అభ్యర్థి అయిన బండి సంజయ్ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ భీమదేరపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నక్క సునీల్ మాదిగ మేకల రవీందర్ మాదిగ అంబాల సంపత్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ కళాకారుడు వరికిల్ల సదానందం మాదిగ వరికిల్ల కిషోర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు



## గంగమ్మ జాతర తల్లి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 29మహబూబాబాద్ మండల కేంద్రంలోని వి.ఎస్ లక్ష్మీపురం లో గ్రామ ప్రజల మరియు గ్రామ అధ్యక్షుడు మీసాల వెంకన్న, ఆహ్వానం మేరకు ఈరోజు గంగమ్మ తల్లి జాతరలో పాల్గొని దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అలాగే ఈ యొక్క ఊరు గ్రామ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా వారిని ఈ యొక్క గంగమ్మ తల్లి చల్లగ దీవించాలని కోరారుశాసనసభ ఎన్నికల్లో నా గెలుపుకై ఈయొక్క గంగమ్మ తల్లిని ప్రార్థించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు వారు కోరుకున్న విధంగానే ఎమ్మెల్యేగా గెలిచి వారు ముందు నిలుచున్నందుకు చాలా సంతోషంగా ఉందని అలాగే వారి యొక్క కోరిక మేరకు పార్లమెంటు ఎన్నికలు అవ్వగానే ఈ యొక్క గంగమ్మ గుడికి ప్రత్యేకమైన నిధులతో సిసి రోడ్డును పోయిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పచ్చిపాల లింగన్న గంగమ్మ తల్లి జాతర కమిటీ సభ్యులు అలాగే మండల నాయకులు గ్రామ ముఖ్య నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు...



## రాములు తండా లో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధా బలరాం నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 29అధ్యక్షతన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి గడప గడపకు తిరుగుతూ పార్లమెంటు అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుకుంటున్నాను ఉపాధి హామీ పథకం దగ్గరికి వెళ్లి ప్రతి ఒక్కరు బలరాం నాయక్ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిస్తే అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని భరోసా కల్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంకటి ఉప్పలయ్య గౌడ్ మండల నాయకులు మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం డి యాకూబ్ పాషా కన్నబోయిన వెంకన్న హెచ్ శివ నూనవత్ శ్రీకాంత్ కిర్యం బాలు మోహన్ చందులాల్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## విశ్వబ్రాహ్మణ సంక్షేమానికి పెద్దపీట వేసింది టిడిపి ప్రభుత్వం : జూలకంటి బ్రహ్మారెడ్డి





జనసముద్రంన్యూస్,ఏప్రిల్ 29, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్.విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం మాచర్ల పట్టణంలోని విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నందు నియోజకవర్గ విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మాచర్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ హయాంలో విశ్వబ్రాహ్మణులకు కాలనీ నిర్మించాలని గుర్తు చేశారు. కాలనీలో కరెంటు సమస్య ఉందని దానికి గత ప్రభుత్వ హయాంలో 30 లక్షలు నిధులు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశ్వబ్రాహ్మణులకు చేసింది ఏమీ లేదని అన్నారు. విశ్వకర్మ ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని, విశ్వబ్రాహ్మణుల స్మశానవాటిక కు నిధులు కేటాయిస్తామని తెలిపారు. విశ్వబ్రాహ్మణులలో కార్పెంటర్ పనిచేస్తున్న వారికి ప్రభుత్వ స్థలాల్లో కార్పెంటరీ పనులు చేసేందుకు స్థలాలు కేటాయిస్తామని అన్నారు. విశ్వబ్రాహ్మణులకు టిడ్కో ఇల్లు కేటాయిస్తామన్నారు. అభివృద్ధికి అన్ని రకాలుగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. విశ్వబ్రాహ్మణులకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి సంబంధించి సుమారు 250 మంది విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి విశ్వకర్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం పులిహోర, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొమర దుర్గారావు, మున్నా రాంబాబు యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు యెనుముల కేశవరెడ్డి , విద్యా ధరణి మురళి, బిజెపి నాయకులు కాశీపతి, విశ్వబ్రాహ్మణ రాష్ట్ర నాయకులు సంభోజి వేణు, నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ చారి, తాళ్లూరి రవిబాబు, జిల్లేపల్లి కృష్ణ, లక్ష్మీనారాయణ చారి, బ్రహ్మం వీరాచారి, తెలుగుదేశం ,జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముటుకూరు లో జూలకంటి ఎన్నికల ప్రచారం

### జూలకంటి రాకతో ముటుకూరు పసుపు మయం

### బాణాసంచా కాలుస్తూ బ్రహ్మారెడ్డి కి అపూర్వ స్వాగతం పలికిన ముటుకూరు టీడీపీ, జనసేన శ్రేణులు



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 29, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం.మండలంలోని ముటుకూరు గ్రామంలో మాచర్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి శనివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో నర్సరావుపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు కూడా పాల్గొన్నారు. డప్పు వాయిద్యాలతో, బాణాసంచాలతో ముటుకూరు గ్రామస్థులు వారికి బ్రహ్మ రథం పట్టారు. మహిళలు హారతులు ఇచ్చి, వీర తిలకం దిద్ది స్వాగతం పలికారు. బ్రహ్మారెడ్డి ముటుకూరు వస్తున్నాడనే విషయం తెలుసుకున్న సమీప గ్రామాల నుండి కూడా అధిక సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్తు కోసం, మన పిల్లల భవిష్యత్తు కోసం నారా చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి గా గెలిపించాలని కోరారు. అలాగే పల్నాడు ప్రాంతంలో అభివృద్ధి జరగాలంటే టీడీపీ జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావాలని అందుకు మీరందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ... మాచర్ల నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే జూలకంటి బ్రహ్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, ఇంతకు ముందు ఆదరించినట్లుగానే మళ్లీ తనను ఆదరించి ఎంపీ గా గెలిపించి పార్లమెంటు కి పంపాలని కోరారు. వరికెపూడిశెల ప్రాజెక్ట్ కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తో ఫారెస్ట్ అనుమతులు తీసుకొచ్చానని, అలాగే ప్రాజెక్ట్ నిర్మాణానికి తన వంతు కృషి చేసి పూర్తి చేసి పల్నాడు ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, బండారు కృష్ణవేణి, లింగా రమేష్,దొండపాటి చెన్నయ్య, యేచూరి శంకర్,అలవాల సత్యం,నక్కాశ్రీను,అక్కెం అంజి,పేర్ల బ్రహ్మయ్య,దుర్బాకుల అచ్చయ్య మరియు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు,ముటుకూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అధికారులు విధి నిర్వహణలో సమర్ధవంతంగా పనిచేయాలి. జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి వెల్లడి



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 29ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి, ఐపీఎస్ వారు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పి ఎన్ సూర్య చంద్రరావు ఆధ్వర్యంలో ఏలూరు జిల్లాలో పనిచేస్తున్న స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు మరియు ఎక్సైజ్ శాఖ అధికారులతో సమన్వయ సమావేశమును నిర్వహించినారురాబోవు సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జిల్లా ఎస్పీఈ రోజు అనగా 29.04.2024 వ తేది నాడు ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో ఏలూరు జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు మరియు ఎక్సైజ్ అధికారులతో ఇప్పటి వరకు రానున్న సార్వత్రిక ఎన్నికల నేపద్యం లో ఏలూరు జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో తీసుకుంటున్న చర్యలు గురించి సమీక్షించిన ఏలూరు జిల్లా ఎస్పీ వారురానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏలూరు జిల్లాలో స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు ఇప్పటి వరకు జిల్లాలో తీసుకొన్న చర్యలు గురించి వాటి పై దర్యాప్తు విషయాలలో తగిన సూచనలు సలహాలు ఆదేశాలు ఇచ్చినారు.అధికారులు విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ సమర్ధవంతంగా ఎలక్షన్ కమిషన్ వారి యొక్క నియమ నిబంధనలు అనిసరించి విధులు నిర్వహించాలి అని జిల్లా ఎస్పీ గారు తగిన సూచనలు ఆదేశాలు ఇచ్చినారురాష్ట్ర జిల్లా సరిహద్దు ప్రాంతాలలో ఏర్పాటు చేయబడిన చెక్పోస్టుల వద్ద మరియు ఆకస్మిక తనిఖీలను నిర్వహిస్తూ మధ్యము నాటు సారా మరియు నగదు అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు నిర్వహించాలని ఈ కార్యక్రమంలో ముందుగ సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జిల్లాలో ఇప్పటి వరకు తీసుకున్న చర్యల గురించి, నమోదు చెయ్యబడిన కేసుల గురించి, సీజ్ చెయ్యబడిన నగదు, అక్రమ మద్యం గురించి, చెక్ పోస్ట్ ల వద్ద నిర్వహిస్తున్న వాహన తనిఖీలు గురించి, ఇతర వివరాలను గురించి క్లుప్తంగా ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ఎన్ సూర్య చంద్ర రావు జిల్లా ఎస్పీ కి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు, సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా సమర్ధవంతంగా చెక్పోస్టుల వద్ద మరియు వాహన తనిఖీలు విధులు నిర్వహించాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమంగా రవాణా జరిగే నగదు, మద్యాన్ని, ప్రజలను ప్రలోభాలకు గురిచెయ్యడానికి ఉపయోగించే బహుమతులు, వస్తువులను కట్టడి చెయ్యాలన్నారు.ఎలక్షన్ సందర్భంగా పోలింగ్ జరిగే రోజులలో సిబ్బంది అనుసరించవలసిన విషయాలను గురించి మరియు చేయవలసినవి మరియు చేయకూడని అంశాలను గురించి సిబ్బందికి జిల్లా ఎస్పీ తెలియ చేసినారు.ఈ కార్యక్ర మంలోవి.చంద్రశేఖర్ రెడ్డి.అసిస్టెంట్ కమిషనర్, విజిలెన్స్, ఏలూరు కె.రామ కృష్ణ.ఎన్ ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్.ఆర్.ఎస్.కుమారేశరన్.జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారిజి. దేవదత్తో.డిపో మేనేజర్, డిపో ఏలూరు ఎ.రాజ కుమార్. అసిస్టెంట్,. మేంజర్, APSEBCL డిపో, ఏలూరు.ఎ.గణపతిబాబు.అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్, కె.జనార్ధన్ నాయుడు.అసిస్టెంట్ ఎన్ఫోర్స్ మెంట్సూ పరిం టెండెంట్, వంగూరు, డిస్టిలరీబి.శ్రీనివాసరావు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్నుడ్నెట్, S.E.B స్టేషన్, ఏలూరు.కె.విద్యా సుధాకర్ సెబ్ఓ.మాధవి.ఎక్సైజ్ సూపర్వైజరీ ఆఫీసర్ డిపో పి.గిరిజా సత్య కుమారి డి.సుధ.ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్, S.E.B స్టేషన్, భీమడోలు చి.అరుణమ్మ.ఇంటెలిజెన్స్ వింగ్ ఏలూరు మరియు ఏలూరు జిల్లా ఏస్ఈబి , ఎక్సైజ్ ఏస్ఐ లు సిఐ లు పాల్గొన్నారు.



## దెందులూరు ప్రచారంలో దూకుడు పెంచిన చింతమనేని

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 29లికొండంత ప్రజాభిమానం మధ్య దెందులూరులో కొనసాగుతున్న చింతమనేని ప్రభాకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.విస్తృత స్థాయి ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఉదయం నుంచి ఏలూరు రూరల్ మండలం జాలిపూడి, కాట్లంపూడి, మాదేపల్లి గ్రామాల్లో జన నీరాజనాల మధ్య పర్యటిస్తున్న టిడిపి జనసేన బిజెపి కూటమి దెందులూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్,చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ లిరాష్ట్రంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వ్యక్తి జగన్ – అభివృద్ధి అనేది చేతకాని వైసిపి ప్రభుత్వ హయంలో అటు రాష్ట్రం, ఇటు దెందులూరు నియోజకవర్గం రెండూ అస్తవ్యస్తంగా మారాయి అని నేను ఎం.ఎల్.ఏ గా ఉన్నప్పుడు దెందులూరులో అభివృద్ధి అంటే ఏంటో చూపించాం అని నేను ఎమ్మెల్యేగా అండగా మంజూరు చేసిన రోడ్లు కూడా ఇప్పటికీ నిర్మించడం చేతకాక వదిలేసిన ప్రభుత్వం ఈ వైసీపీది అని రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో NDA కూటమి అధికారంలోకి రాబోతుంది , మీ అందరి ఆశీస్సులతో 3వసారి ఎమ్మెల్యేగా మన దెందులూరు నియోజకవర్గ ప్రజలు అందరికీ సేవ చేసే అవకాసం నాకు కల్పిస్తున్నందుకు మీ అందరికీ కృతజ్ఞతలు..కులాలు, పార్టీలు ఏమి చూడకుండా కష్టంలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇస్తున్నాను.అని చింతమనేని ప్రభాకర్ అన్నారు.



## గౌతమ్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించిన అడిగొప్పల వడ్డెర యూత్



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 29, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి, మాచర్ల. మాచర్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన,బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి తనయుడు గౌతమ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా దుర్గి మండలం అడిగొప్పల గ్రామానికి చెందిన వడ్డెర యూత్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. అనంతరం వడ్డెర యూత్ గౌతమ్ రెడ్డి ని శాలువా, పూలదండలతో సత్కరించారు. ఈ కేక్ కటింగ్ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు మరియు అడిగొప్పల వడ్డెర యూత్ పాల్గొన్నారు.



## టీడీపీ పార్టీ హయాంలో ముస్లిం లకు జరిగిన సంక్షేమం - అభివృద్ధి కరపత్రాలను ఆవిష్కరించిన ఎంపీ లావు కృష్ణదేవరాయలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 29, పల్నాడు జిల్లా, మాచర్ల.మాచర్ల పట్టణానికి చెందిన షేక్. మోసిన్ చే ప్రచురించబడిన తెలుగుదేశం పార్టీ హయాంలో ముస్లింల కి జరిగిన సంక్షేమం మరియు అభివృద్ధి –వై.సీ.పీ పార్టీ లో ముస్లింల పై జరిగిన దాడుల కరపత్రాలను ఎంపీ జన్మదినం సందర్భంగా ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సరావుపేట టీడీపీ ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు మరియు మాచర్ల పట్టణ ముస్లిం సోదరులు, పెద్దలు పాల్గొన్నారు.



## తమ అభిమాన నాయకుడు కోసం ఎదురు చూస్తున్న ముటుకూరు ముదిరాజ్ అంజి యూత్

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 28, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం.దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో మాచర్ల నియోజకవర్గ టీడీపీ ,జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రచారం శనివారం రాత్రి జరుగుతుందని తెలిసిన అంజి యూత్ సభ్యులు తమ అభిమాన నాయకుడు జూలకంటి బ్రహ్మారెడ్డి కోసం రాత్రి 6గం.ల నుంచి గంటలకొద్దీ ఎదురుచూస్తూనే ఉన్నారు. ఇక వారి నిరీక్షణ ఫలించింది. రాత్రి 8.30ని.లకు జూలకంటి బ్రహ్మారెడ్డి రావటంతో వారిలో ఆనందం ఒక్కసారిగా వెల్లివిరిసింది. చిన్న పిల్లలు కూడా నిద్ర పోకుండా ఆయన కోసం ఎదురుచూడటం విశేషం. ఈ దృశ్యం జనసముద్రంన్యూస్ రిపోర్టర్ కంటపడటంతో ఆ దృశ్యాన్ని తన కెమెరా లో బంధించటం జరిగింది.

## పెన్షన్ కోసం సచివాలయానికి రానవసరం లేదు... జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్. వెల్లడి



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 29 పింఛనదారుని ఆధార్ కార్డుకి అనుసంధానమైన బ్యాంకు ఖాతాకు నేరుగా డిబిటి ద్వారా పింఛన్ చెల్లింపు.. .దివ్యాంగులు, తీవ్రమైన వ్యాధులుకేటగిరి కింద వారి ఇంటికి వెళ్లి ఫింఛన్ల పంపిణీ.. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్నవెంకటేష్..ఏలూరు, ఏప్రిల్,29:మే నెల సామాజిక పెన్షన్ల కోసం ఏ ఒక్క పెన్షర్ కూడా సచివాలయానికి రానవసరం లేదని, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు. మే నెల సామాజిక పెన్షన్లకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను సోమవారం ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో 2,69,886 మంది పెన్షన్ దారులకు రూ. 80.63 కోట్లు రెండు విధానాల ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. అందులో ఒకటి పింఛన్ దారుని ఆధార్ కార్డుకు అనుసంధానమైన బ్యాంకు ఖాతాకు నేరుగా డిబిటి ద్వారా జమచేయబడుతుందన్నారు. ఈ విధంగా 2,05,548 మందికి రూ. 61.67కోట్లు నగదు జమచేయబడుతుందన్నారు. ఇది ఆధార్ కార్డుకు బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేసిన అందరు పింఛన్ దారులకు వర్తింస్తుందన్నారు. అదే విధంగా డిబిటి ద్వారా కవర్ చేయబడని మిగిలిన లబ్దిదారులు 64,338 మందికి రూ. 18.96 లక్షలు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి పంపిణీ చేయబడుతుందన్నారు. దివ్యాంగులు, తీవ్రమైన వ్యాధులు కేటగిరి కింద పింఛన్లు వారికి ఇంటికి వెళ్లి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.మంచంపట్టి వీల్ చైర్ కి పరిమితమైన వారు మరియు సైనిక సంక్షేమ పెన్షన్లు పొందుతున్న యుద్ధ అనుభవజ్ఞుల వృద్ధ వితంతువులకు మానవతా ధృక్పధంతోతప్పని సరిగా వారి ఇంటివద్దకే అందజేయబడతాయని స్పష్టం చేశారు. ఈదృష్ట్యా ఏఒక్క పెన్షనర్ కూడా సచివాలయానికి రానవసరం లేదన్నారు. ఎవరికి బ్యాంకు అక్కౌంటికి జమచేయబడుతుంది మరియు ఎవరికి డోర్ టు డోర్ చేయబడుతుందనే వివరాలు గ్రామ, వార్డు సచివాలయాల్లో జాబితాలు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. అదే విధంగా హెల్ప్ డెస్క్ ను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. మే మొదటి తేదీనే సుమారు 77.5శాతం మందికి డిబిటి ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మిగిలిన 22.5 శాతం మందికి నేరుగా వారి ఇంటివద్దే పెన్షన్ల పంపిణీ జరుగుతుందన్నారు. బ్యాంకు ఖాతాలకు జమచేయబడిన మొత్తాల్లో రిజక్ట్ అయిన వాటికి మళ్లీ డోర్ టు డోర్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా పెన్షన్ కోసం బ్యాంకుల వద్ద వేచినుండనవసరం లేదని ఆయన సూచిస్తూ ఎప్పుడు అవసరమో అప్పుడు బ్యాంకు నుండి సదరు సొమ్ము తీసుకోవచ్చన్నారు.పెన్షన్లు పంపిణీ చేసేటప్పుడు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి కట్టుబడివుండాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని ఇప్పటికే జరిగిందన్నారు.

## టీ నర్సాపురం మండలంలో కూటమి అభ్యర్థి చిర్రీ బాలరాజు జోరు



జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ఏలూరు జిల్లా నర్సాపురం మండలంలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో భాగంగా సాయంపాలెం, బొర్రంపాలెం ,మద్యన్నపు వారిగూడెం, తిరుమల దేవిపేట, శ్రీరామవరం, ఎపికుంట గ్రామాల్లో పర్యటించడం జరిగింది..ఈ కార్యక్ర మంలో జబర్దస్త్ ఫేమ్ రాంప్రసాద్ పాల్గొని కూటమి మేనిఫెస్టో గురించి ప్రజలకు వివ రించారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని గెలిపించాలంటూ ఓట్లను అభ్యర్థించారు..ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షులు అడపా నాగరాజు, టీడీపీ, బీజేపీ మండల నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిన వైఎస్ఆర్ పార్టీని ఓడిద్దాం. సిపి రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గ సభ్యుడు. ఓబులేష్ వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 29టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 292024 మే13న ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన బిజెపి దాని మిత్రపక్షాలను మరియు రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఓడించాలని ఇండియా వేదిక పోటీ చేస్తున్న కాంగ్రెస్ వామపక్ష అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఓబులేసు ప్రజల కు విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ సిపిఎం ఆమ్ ఆద్మీ పార్టీలు భారత్ బచావో లాంటి లౌకిక సంస్థలు బలపరుస్తున్న సిపిఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ జరుగుతున్న ప్రసారాన్ని ఓబులేష్ పరిశీలించారు.ఈ సందర్భంగా సిపిఐ ఏలూరు జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఎన్డీఏ ముసుగులో బిజెపి భారతదేశ లౌకిక వ్యవస్థకు ప్రజాస్వామ్యానికి మత సామరస్యానికి తూట్లు పొడుస్తూ ప్రభుత్వ రంగ సంస్థల్ని పరిశ్రమల్ని అంబానీ ఆదాని లాంటి కార్పొరేట్ శక్తులకు కారు సౌకుగా అప్పగిస్తుందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక వాద ఇవ్వకుండా వెనుకబడి రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయకుండా కడప ఉక్కు ఫ్యాక్టరీ పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించకుండా విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి వెళ్లేలా చేసిన బిజెపి పార్టీని దాంతో జతకట్టిన టిడిపి జనసేన ల కు రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు పాల్పడుతూ సంక్షేమ పథకాల ముసుగులో రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పులోకి నెట్టి ఎటువంటి పరిశ్రమలు అభివృద్ధికి నోసుకో లేకుండా చేసిందని అటువంటి వైసీపీని ప్రజలు తిప్పి కొట్టాలని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో టిడిపికి గాని జనసేన గాని వైఎస్ఆర్ పార్టీ కానీ ఓట్లు వేస్తే బీజేపీ కి వేసినట్లేనని ఓబులేసు తెలిపారు. ప్రత్యక్షంగా టిడిపి జనసేన బిజెపితో ఉంటే పరోక్షంగా వైఎస్ఆర్ పార్టీ బిజెపిని అంటగవుతుందని ఆయన ఆరోపించారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా రావాలన్నా విభజన హామీలు అమలు జరగాలని కేంద్రంలో ఇండియా వేదిక అధికారంలోకి రావాలని రాష్ట్రంలో రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలన్న




రాష్ట్రానికి పరిశ్రమలు రావాలన్నా విశాఖ ఉక్కుని పరిరక్షించు కావాలన్నా ఇండియా వేదిక అభ్యర్థులను పార్లమెంటుకు అసెంబ్లీకి పంపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి ఇండియా వేదిక అభ్యర్థిగా సిపిఐ నాయకులు బండి వెంకటేశ్వరరావు పోటీ చేస్తున్నారని ఆయన ఎన్నికల గుర్తు కంకి కొడవలి కి ఓట్లు వేసి గెలిపించాలని ఏలూరు నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఎ ఐ టి యు సి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కార్మిక కోడ్ లగా మార్చి కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎన్డీఏ కూటమి పార్టీలను ఈ ఎన్నికలలో చిత్తు చిత్తుగా ఓడించాలని ఆయన ప్రజలను కోరారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సిపిఐ పార్టీ అభ్యర్థిగా కార్మిక నాయకుడు కష్టజీవి రైతు వ్యవసాయ కార్మిక ఉద్యమ నేత బండి వెంకటేశ్వరరావు పోటీ చేస్తున్నారని ఆయన ఎన్నికలు గుర్తు కంకి కొడవలి కి ఓటు వేసి గెలిపించవలసిందిగా నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ( రావు సిపిఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే పాల్గొన్నారు.

## :గుడివాడ 33వవార్డులో టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము ఎన్నికల ప్రచారం

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్.29.నీలా మహల్ రోడ్డులో గజమాలలతో రాముకు ఘన స్వాగతం పలికిన ఎన్డీఏ పార్టీల శ్రేణులు.మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన రాము.సూపర్ సిక్స్ మేనిఫెస్టో అమలు అయితే ప్రజలకు కలిగే ప్రయోజనాలను ఇంటింటికి తిరుగుతూ వివరించిన రాము.వీధి వీధినా మంగళ హారతులతో మహిళా సోదరీమణులు, పూలమాలలతో స్వాగతం పలికిన ప్రజానీకం. రాము – కూటమి పార్టీల నేతలను తమ ఇళ్ళలోకి ఆహ్వానిస్తూ వివిధ రూపాల్లో సత్కరిస్తూ, ఆత్మీయ ఆతిథ్యం ఇస్తున్న వార్డు పెద్దలు, అభిమానులు.టైలరింగ్ స్ట్రీట్ లోని వివిధ వర్గాల చేతి వృత్తిదారులు, చిరు వ్యాపారులతో మమేకమోతు వారి సమస్యలు అడిగి తెలుసుకున్న రాము.రాము ప్రచారంలో పెద్ద ఎత్తున పాల్గొన్న వార్డు ప్రజలు.వెనిగండ్ల రాము పాయింట్స్పేదల కోసం రెండు లక్షల కోట్లు ఇచ్చాం అని రాష్ట్రమంతా తిరుగుతూ డబ్బాలు కొట్టుకుంటున్నారు.జలగ నొప్పి తెలియకుండా రక్తం పీల్చినట్లు, పేదల దగ్గర దోచుకున్న డబ్బునే తిరిగి పంచుతూ బిల్డప్ ఇస్తున్నారు.గతంలో 60 రూపాయలు ఉన్న మద్యం బాటిల్ ఇప్పుడు 200 అయింది, మద్యం ద్వారా పేదల వద్ద లక్ష 40వేల కోట్లు దోచేశారు.ఎక్కడా లేదు విధంగా రాష్ట్రంలో ఏడుసార్లు కరెంట్ బిల్లులు పెంచడంతో, 150 రూపాయలు వచ్చే బిల్లు ఇప్పుడు 700 వస్తుంది.నా మూలంగా మేలు జరిగింది అంటే ఓటు వెయ్యమంటూ సీఎం జగన్ ఆత్మవిశ్వాసంతో చెబుతున్నాడు.ఆయన ఒక్కడి ఆత్మవిశ్వాసం ఈ రాష్ట్రానికి సరిపోదు. ఆయన అనుకున్నదే కరెక్ట్ అనుకోవడం వల్ల బీసీలు, ఎస్సీలు, యువత, చేతి వృత్తుదారులు ఇలా అనేక వర్గాలు ఎంతో నష్టపోతున్నాయి.ఐదు ఏళ్లుగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల ఎదుగుదల ఆగిపోయింది .ప్రచారంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దీంట్యాల రాంబాబు,సీనియర్ నాయకులు లింగం ప్రసాద్, గోర్జి సత్యనారాయణ,33 వార్డు టిడిపి నాయకులునెరసు చింతయ్య ,నెరసు జయరాం, నెరసు కాశి,నెరసు బోస్ ,కోడూరు ప్రభు, బాజీ ఖాన్ ,%జూ% రామ ఆంజనేయులు ,పూడి వెంకటేశ్వరరావు, కోలుసు కిషోర్ ,నెరుసు దుర్గాప్రసాద్ ,పెద్ది బోయిన



వెంకటేశ్వరరావు,%దీ% నాని, బత్తుల కృష్ణరావు ,పార్టీ నాయకులు మిక్కిలినేని రమేష్ చౌదరి,పోలసి ఉమా,దారం నరసింహారావు ,గోకవరపు సునీల్ కుమార్ , కుందేటి ప్రసాద్ ,నిమ్మగడ్డ సత్య సాయి,లోయ శివాజి ,అందుగుళ్ల యేసు పాదం ,మిక్కిలినేని రమేష్ ,వడ్డాది నాగరాజు ,లింగం చిట్టిబాబు, దేవాది నాగేశ్వరరావు,వసంతవాడ దుర్గారావు,మడక అరవింద్ ,కదం శ్రీనివాసరావు ,గడ్డం ప్రకాష్ దాస్ ,ఇబ్రహీం ,తులసి రాణి ,గొర్ల శ్రీలక్ష్మి ,కొల్లు రమ్య ,సునీత ,నిమ్మగడ్డ చిట్టిబాబు ,అట్లూరి స్వరూప్ ,అడుసుమిల్లి వెంకటరత్నం (బాబాయ్), గుడివాడ జోన్స్,సురగని సూరిబాబు వీరయ్య ,పొట్లూరి కృష్ణారావు ,గడ్డం ప్రకాష్ దాస్ , దేవేంద్రుడు ,బలసాని భవాని,సొంటి అయ్యప్ప , గూడూరు సురేంద్ర ,సాగర్ ,వర్రె నాగరాజు నిరంజన్ ,కొసరాజు ఉపేంద్ర, జనసేన నాయకులు మజ్జి శ్రీనివాసరావు ,శ్రీనివాసరావు, కొదమల గంగాధర్, ఇమ్మిడిశెట్టి భాను,బుల్ల కింగ్, సుభాషిని, నల్లి భవాని,గేదల కళ్యాణి,దుర్గ తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలోచించి సరైన అభ్యర్థికి ఓటు తప్పక వేయండి

జన సముద్రం న్యూస్,29 ఏప్రిల్,అనంతపురం.సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక అనంతపురం సభ్యులు అనంతపురం డివిజనల్ పంచాయితీ అధికారి బి.సుమన జయంతి గారి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఓటుహక్కును వినియోగించుకుందాం.! సమర్థులైన ప్రజా ప్రతినిధులను ఎన్నుకుందాం.!!భారతరాజ్యాంగం ఆర్టికల్ 326 ప్రకారం 18 సం।ఎలు నిండిన ప్రతిపౌరుడికి " ఓటు హక్కు కల్పించింది. ఈ ఓటు హక్కుద్వారా నిజాయితీ పరులైన, సమర్థవంతులైన నాయకులను ఎన్నుకునే అవకాశం కల్పించింది.రాజ్యాంగం మనకు ప్రస్తుతం నాయకులు ఆర్థిక సంస్కరణల పేరుతో లక్షలకోట్లు అప్పులు చేస్తూ.. ఉచిత సంక్షేమపథకాల సంస్కృతిని తీసుకువచ్చి ప్రజలను సోమరితనానికి అలవాటుచేసి వారికి భవిష్యత్తులేకుండా చేస్తున్నారు.ఈనాడు దేశంలో అత్యధిక పార్టీలు కులం, మతం, డబ్బు, మద్యం వంటి వాటిని ఎరచూపి ఓటర్లను ప్రలోభపెట్టి ఓట్లు వేయించు కుంటున్నారు. అందుకే ఓటరుమహాశయులారా..! మీరు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మనదేశ ప్రజల బాగుకోరే నిజాయితీపరులైన నాయకులకు ఓటువేసి మీయొక్క ఓటును సద్వినియోగం చేసుకోండి.మీకు ఏ పార్టీ అభ్యర్థి నచ్చకపోతే మీ ఓటును "నోటా " పై వేసి ఓటుహక్కును వినియోగించుకోండి.జనంమీద పడి బ్రతికే వారికి కాదు జనంకోసం బ్రతికేవారికే మన ఓటు



వేద్దాం.! నోటా పై ఓటు ఎ మీకు ఎన్నికల్లో నిలబడ్డ ఏ అభ్యర్థి నచ్చకపోతే "నోటా" పై వేసి పౌరునిగామీ హక్కును వినియోగించుకోండి.సమాచారహక్కుచట్టం వినియోగంతో..! ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక అధ్యక్షుడు ఆల్తాఫ్ , ప్రధానకార్యదర్శి సాంబ శివుడు , పీవీ ప్రసాద్ రెడ్డి , వి బాలకృష్ణ , చంద్ భాష, మంజునాథ్, సంగా ఫణి భూషణ్ పాల్గొన్నారు.



## రెండవ విడత ర్యాండమైజేషన్ పూర్తి .... జిల్లా ఎన్నికల అధికారి ప్రసన్న వెంకటేష్ వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 29 ఏలూరు, ఏప్రిల్,29 :సాధారణ ఎన్నికల పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. కృష్ణకాంత్ పాఠక్, ఎస్.ఎ రామన్, సమక్షంలో పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఏలూరు జిల్లా పరిధిలోని 1751 పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించామని అన్నారు. ప్రత్యేక సాఫ్ట్ వేర్ ద్వారా ఎన్నికల సిబ్బందిని కేటాయించామని తెలిపారు. 1926 ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 1926 అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 6689 ఇతర పోలింగ్ సిబ్బంది కలిపి మొత్తం 10,541 మందిని 7 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కేటాయించామని అన్నారు. ఎన్నికల విధులపై వీరికి త్వరలో శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించడానికి అన్నిచర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియలో పోలింగ్ సిబ్బందిని బూత్ ల వారీగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ డి. పుష్పమణి, డిఇఓ ఎస్. అబ్రహాం, ఎన్ఐసి అధికారి శర్మ, కలెక్టరేట్ ఏవో కె.కాశీవిశ్వేశ్వరరావు పాల్గొన్నారు.




## తెలుగుదేశం పార్టీని వదిలి వైసిపి పార్టీలోకి ఆళ్లనాని అధ్యక్షతన వందమంది కండువాలు ధరించారు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 29తెలుగుదేశం సీనియర్ నాయకులు రజియా, లతీఫ్, యేసు ఆధ్వర్యంలో 46 డివిజన్, మరియు వివిధ డివిజన్ల నుండి 100 మంది తెలుగుదేశం పార్టీను వీడి %వూ=% కాంగ్రెస్ పార్టీ లో మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని సమక్షంలో చేరారు. చేరిన వారికీ పార్టీ ఖండువాలు కప్పి పార్టీ లోకి సాధారంగా ఆళ్ల నాని ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారినుద్దేశించి ఆళ్ల నాని మాట్లాడుతూ అతి తక్కువ రోజుల్లో మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి ముఖ్య మంత్రిగా సంక్షేమం ప్రభుత్వం ఏర్పడనుందని, గత ప్రభుత్వంలో అమలు పర్చిన నవరత్నాలు రెట్టింపు చేసి కుల, మత, వర్గాలు లేకుండా, నేరుగా లబ్ది దారుని చేరే సంక్షేమ పథకాలు అమలు పర్చే జగనన్నకు అండగా ఉండాలని, రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీ తో గెలిపించాలని, రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు పై ఓట్లేసి తనను, ఎమ్. పి. కారుమూరి సునీల్ కుమార్ ని గెలిపించాలని ఆళ్ల నాని కోరారు. ఈ కార్యక్రమం లో మైనారిటీ నాయకులు రియాజ్, ఇడా చైర్మన్ బొద్దాని శ్రీవాస్, డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్ బాబు, రీజ్వన్ తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం30,ఏప్రిల్ ,2024

# శిరిగిరిపాడు లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన పిన్నెల్లి, అనిల్ కుమార్





జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 29, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.

మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్, పల్నాడు జిల్లా అభివృద్ధిమండలిచైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల నియోజకవర్గం వై.యస్.ఆర్.సి.పి ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మొదట గ్రామంలోనిఅభయాంజనేయస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేకపూజలుఅనంతరంఎన్నికలప్రచారంలోపాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఆర్కే మాట్లాడుతూ వైఎస్సార్ రైతు భరోసా,అమ్మ ఒడి , వైఎస్ఆర్ చేయూత లాంటి సంక్షేమ పథకాలు తిరిగి మళ్లీ అందరికీ అందాలంటే జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ ప్రాంత చిరకాల కోరిక వరికెపూడిశెల ప్రాజెక్ట్ కల సాకారం కావాలన్నా వైసీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలన్నారు . ఈ ప్రచార కార్యక్రమానికి భారీ సంఖ్యలో వైసీపీ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో చలమారెడ్డి మరియు పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఫ్యాన్ హోరు ఆదిలక్ష్మి జోరు

## బలభద్రపురంలో టిడిపి నుండి వైసిపి లో భారీ చేరికలు

జనసముద్రం న్యూస్:బిక్కవోలు,ఏప్రిల్:29

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలంలో బలభద్రపురం గ్రామంలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి శనివారం, ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా డాక్టర్ సత్తి సూర్య నారాయణరెడ్డిని, రాజమండ్రి ఎంపీ గా గూడూరు శ్రీనివాసులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు, గ్రామ అధ్యక్షుడు నల్లమిల్లి వెంకటరెడ్డి గ్రామ సర్పంచ్ బుంగ రామారావు సారధ్యంలో ఆదిలక్ష్మి సమక్షంలో మాదిగ పేటకు చెందిన 18 కుటుంబాలు టిడిపి నుండి వైఎస్ఆర్సిపి లో చేరాయి వీరందరికీ ఎమ్మెల్యే సతీమణి కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న పాలనల్లో తమ కుటుంబలు అనేక రకాలుగా లబ్ధి పొందామని



అలాగే డాక్టరన్న ఇలాంటి మంచి మనిషి ఇప్పటివరకు చూడలేదనినీతినిజాయితీకిమారుపేరైనసూర్యనారాయణరెడ్డి అడుగుజడలలో వెంకటరెడ్డి ఆదర్యంలో సర్పంచ్ బుంగ రామారావు అడుగుగలలో మళ్ళీ జగనన్నను సి ఏం డాక్టరన్న ఎమ్మెల్యే గా గెలిపించుకుంటామని, తము ఎప్పుడు రామారావు వెంటే ఉంటాంమని తెలియజేసారు

# రథోత్సవంతో ముగిసిన మాచర్ల తిరునాళ్ళ

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 29, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.

మాచర్ల పట్టణంలో ని ఆదివారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరునాళ్ళ సందర్భంగా రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.

గుంటూరు జిల్లా దుర్గి గ్రామానికి చెంచిన కంచనపల్లి నారాయణ రావు పంతులు 1880 వ సంవత్సరం లో 60 అడుగులు ఎత్తుగల రథం ను చెన్నకేశవ స్వామి వారికి తయారు చేయించారు,అప్పట్లోనే రథం కు 10,000రూపాయిల కు పై గా ఖర్చు అయ్యింది,ఏడు అంతస్తులు గల ఈ రథం కు ఆరు చక్రాలు ఉండి 4 గుర్రాలు,4 సింహాలు,4 ద్వారపాలకుల మొత్తం 12 బొమ్మలు ఉండేలా తయారు చేసారు.ప్రతి ఏడాది చైత్ర శుద్ధ పౌర్ణమి రోజు స్వామి వారి బ్రహ్మోత్సవాలు మొదలు పెడతారు.ఇప్పటికి రథం చేయించిన కంచనపల్లి వంశీయులు,శీతిరాజు వంశీయులు ఆద్వర్యం లో ఉత్సవాలు జరుగుతాయి,అలనాటి నుండి ఈ ఆచారం అలాగే సాగుతుంది. 1880 లో మెదటి సారి స్వామి వారి ఉత్సవాలు రథం పై ఊరేగింపు జరిగి ఆ కార్యక్రమం నేటికి ప్రతి సంవత్సరం గొప్ప వేడుక గా జరుగుతూనే ఉంది, 138సంవత్సరాలు గా ఈ రథోత్సవం భక్తుల మధ్య కన్నుల పండుగ గా జరుగుతుంది,138 సంవత్సరాల క్రితం రథం లాగటానికి తయారు చేయించిన ఇనుప గొలుసులు నేటికి దృడంగా ఉండటం విశేషం.. ప్రస్తుతం కంచనపల్లి వారసులు లక్ష్మీ చెన్నకేశవరావు వారి కుమారుడు జగన్నాధ చక్రధారి వారి కుటుంబ సభ్యులు మరియు శీతిరాజు వంశస్తుల ఆద్వర్యంలో రథ కలశ పూజలు, రథోత్సవ ఉత్సవాలలో పాల్గొని స్వామి వారికి ప్రథమ పూజ నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం వారు దూర




ప్రాంతాలలో ఉన్నా మాచర్ల చేరుకుని ఈ ఉత్సవం లో పాల్గొంటారు. సాక్షాత్తు విష్ణు రూపుడైన చెన్నకేశవ ఉత్సవ విగ్రహాలు ఉండే రధాన్ని భక్తి శ్రద్దల తో అన్ని కుల,మతాల వారు యువకులు,వృద్దులు కూడా భక్తి పారవశ్యం తో జై చెన్నకేశవ అంటూ భక్తి పారవశ్యం తో లాగుతూంటారు.900 సంవత్సరాల క్రితమే అన్ని మతాలు కులాలను ఏకం చేసి దేవాలయ ప్రవేశం చేసి చాపకూడు ద్వారా అందరు ఒకే పంచన భోజనం చేయించిన బ్రహ్మనాయుడు ఈ ఆలయాన్ని చాలా అబివృద్ది చేశారు. అందుకే నేటికి పల్నాడు గడ్డ పై అన్ని పండుగలు అన్ని మతాల వారు,కులాల వారు కలసి చేసుకుంటారు,ఇక్కడ కుల,మతాలకు పట్టింపు ఉండదు,అందరు ఐకమత్యం తో ఉంటారు1300 శతాబ్ది లో ఈ దేవాలయం లోనే బ్రహ్మనాయుడి చాపకూడు ద్వారా అంటరానితనాన్ని రూపు మాప ప్రయత్నించిన దేవాలయం ఇదేనని చెప్పుకుంటారు .

# దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గానికి 15 మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ

## రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్



దెందులూరు/ఏలూరు,ఏప్రిల్, 29...నెం.64 దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గానికి 15 మంది అభ్యర్థులు ఎన్నికల నందు పోటీలో ఉన్నారని జిల్లా జాయింట్ కలెక్టర్, దెందులూరు రిటర్నింగ్ అధికారి బి. లావణ్యవేణ తెలిపారు. నామినేషన్లు ఉపసంహరణ చివరిరోజైన సోమవారం దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్ వేసిన ఏఒక్కరూ ఉపసంహరణ చేసుకోలేదని, 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు

వారిలో1.అబ్బయ్యచౌదరి కొఠారు(వైఎస్ఆర్ పార్టీ), 2. ఆలపాటి నరసింహమూర్తి(ఐఎన్ సి), 3. చింతమనేని ప్రభాకర్(టిడిపి), 4. నేతల రమేష్ బాబు(బహుజన సమాజ్ పార్టీ), 5. చిలుకూరి ప్రభాకరరావు(జాతీయ జనసేన పార్టీ), 6. ప్రసాదు ఆముదాలపల్లి (పిరమిడ్ పార్టీఆప్ ఇండియా), 7. అశోక్ చౌదరి(స్వతంత్ర అభ్యర్థి), 8. అలగ రవికుమార్(స్వతంత్ర అభ్యర్థి),9.కొనకళ్ళశ్రీనివాసరావు (స్వతంత్ర అభ్యర్థి), 10. చెరుకూరి శ్రీరామమూర్తి(స్వతంత్ర అభ్యర్థి), 11. శివనాగరామ వరప్రసాద్ పెరిశెట్టి(స్వతంత్ర అభ్యర్థి), 12. నూతి నాగరాజు(స్వతంత్ర అభ్యర్థి), 13. నూతి రవీంధ్ర (స్వతంత్ర అభ్యర్థి), 14. పచ్చిగోళ్ల జాన్ ధర్మరాజు(స్వతంత్ర అభ్యర్థి), 15. పల్లి రమేష్ (స్వతంత్ర అభ్యర్థి) పోటీలో ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది విధులు నిర్వర్తించే జిల్లాలో ఓటువుండి ఇంకాఎవరైనాపోస్టల్బ్యాలెట్ఫారం12ధరఖాస్తుచేసుకోవల్సివున్నట్లయితే మే 1వతేదీ వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవల్సిందిగా ఆమె తెలిపారు.

ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం వ్యయ పరిశీలకులు మేశ్రమ్ గౌరవ్ మధుకర్ దెందులూరు రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్నిసందర్శించి వ్యయ రిజిష్టర్లను పరిశీలించినట్లు రిటర్నింగ్ అధికారి బి. లావణ్యవేణి తెలిపారు.

# విశాఖలో ముమ్మరం గా సాగుతున్న ఎన్నికల ప్రచారం

- దక్షిణ నియోజకవర్గంలో ప్రచారంలో కాస్త వెనుక బడిన కూటమి
- పెందుర్తి లో మేమంతా సిద్ధం తరువాత ప్రచారంలో దూసుకుపోతున్న వైసిపి
- గాజువాక,భీమిలి,ఈస్ట్,వేస్ట్,నార్త్ లలో కూటమి వైసిపి మధ్య నువ్వా నేన అన్నట్లు గా సాగుతున్న హెూరా హెూరి ప్రచారం
- దక్షిణ నియోజకవర్గం,గాజువాక నియోజక వర్గాల్లో ప్రచారంలో దూసుకుపోతున్న సమాజ్ వాదీ,సిపిఎం పార్టీల అభ్యర్థులు
-మందకొడిగా సాగుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రచారం
-వైసిపి అభ్యర్థికి అనుకూలంగా మారుతున్న విశాఖ పార్లమెంట్
-ఉత్తర నియోజక వర్గ కూటమి అభ్యర్థి విజయావకాశాలు జై భారత్ పార్టీ అభ్యర్థి ఓట్ల పైనే ఆధారపడి వుంది





జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,ఏప్రిల్27, నామినేషన్ల ఘట్టం ముగియడంతో విశాఖలో ఎన్నికల ప్రచార. ముమ్మరంగా సాగుతుంది,,ప్రధాన పార్టీల అభ్యర్థులు రోడ్ షో లు, ర్యాలీలు,తమ యొక్క కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం లాంటి కార్యక్రమాలు ఆటోలలో లాగుడు రిక్షలలో తమ యొక్క ఎన్నికల ప్రచారాలను నిర్వహిస్తున్నారు,కొన్ని పార్టీల మహిళ నాయకులు మహిళ కార్యకర్తలు బొట్టు బరిన కార్యక్రమాన్ని నిర్వహించి తమ యొక్క అభ్యర్థులకు ఓట్ వేసి గెలిపించమని అభ్యర్థిస్తున్నారు,విశాఖ దక్షిణం లో సిట్టింగ్ ఎమ్మెల్యే వాడుపల్లి గణేష్ కుమార్ తన హయాంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి హయాంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు. వివరించి ఓట్లను అభ్యర్థిస్తున్నారు,, జనసేన అభ్యర్థి యండియే కూటమి అభ్యర్థి వంశి క్రిష్ణ శ్రీనివాస్ ప్రభుత్వ లోపాలను ప్రజలకు వివరిస్తూ తనకు. ఓట్ వేయమని అభ్యర్థిస్తున్నారు,ప్రచారంలో కొంత వెనుకబడి వున్నారు అని ప్రజలు తమ యొక్క అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు,,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాసుపల్లి సంతోష్ కుమార్ ప్రచారం మందకొడిగా సాగుతుంది, సమాజ్వాది పార్టీ అభ్యర్థి సూరాడా ఎల్లజి ఆటో ప్రచారంలో ఏ మాత్రం ప్రధాన పార్టీ అభ్యర్థులకు తీసిపోకుండా ప్రచారంలో దూసుకుపోతున్నారు,నియోజకవర్గంలో ఎక్కడ స్వతంత్ర అభ్యర్థుల జాడ కానరావడం లేదు,గాజువాక నియోజక వర్గంలో వైసిపి అభ్యర్థిగా ప్రస్తుత అనకాపల్లి సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రి గుడివాడ అమర్నాథ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేస్తుండగా మరో వైపు మాజీ ఎమ్మెల్యే టీడీపీ విశాఖపట్నం పార్లమెంటరీ పార్టీ కన్వీనర్ పల్లా శ్రీనివాస్ పోటీపడుతున్నారు,ఇరు పార్టీల అభ్యర్థుల సామాజిక వర్గాలకు చెందిన ఓటర్లు అధిక సంఖ్యలో వుండటంతో ఎన్నికల ప్రచారం నువ్వా నేనా అన్నట్లుగా సాగుతుంది,వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి అమలుచేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లకు వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు,,టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాస్ ప్రభుత్వ లోపాలను ఎత్తి చూపుతూ భవిష్యత్తు గ్యారంటీ సూపర్ సిక్స్ ను ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు,,ఇంకో వైపు సిపిఎం పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న కామ్రేడ్ జగ్గునాయుడు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశాన్ని ఎన్నికల ప్రచారంలో ప్రస్తావిస్తూ ప్రధాన ,ప్రజానాట్యమండలి కళాకారుల కళారూపాల ప్రదర్శన లతో ప్రధాన పార్టీల అభ్యర్థులకు గట్టి పోటీని ఇస్తున్నారు నియోజక వర్గంలో మత్స్యకార ఓట్లు,వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల ఓట్లు అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్ణయించనున్నాయి,,,విశాఖ తూర్పు నియోజకవర్గంలో మొన్నటి వరకు టీడీపీ అభ్యర్థి ప్రస్తుత సిట్టింగ్ శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఎన్నికల ప్రచారంలో అగ్రభాగాన వుండగా మొన్న నియోజకవర్గంలో జరిగిన మేమంత సిద్ధం బస్ యాత్ర తరువాత నియోజకవర్గంలో పరిస్థితి కొంత మరినట్లుగా కనిపిస్తుంది,వైసిపి అభ్యర్థి యం వి వి సత్యనారాయణ కూడా టీడీపీ అభ్యర్థికి గట్టి పోటీని ఇస్తున్నారు,,ఇరు పార్టీ అభ్యర్థులు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు అగుట వలన యాదవులు, మత్స్యకారులు, రెడ్డిల ఓట్లు కీలకం కానున్నాయి,విశాఖ వెస్ట్ లో టీడీపీ అభ్యర్థిగా ప్రస్తుత శాసనసభ్యులు పెతకంశెట్టి గణబాబు,వైసిపి అభ్యర్థిగా ఆడారి ఆనంద్ కుమార్ పోటీపడుతున్నారు,,సూపర్ సిక్స్,భవిష్యత్తు గ్యారంటీ లాంటి అంశాలను ప్రజలకు వివరిస్తూ ఓటును అభ్యర్థిస్తున్నరు,టీడీపీ అభ్యర్థి గణబాబు,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ అలాగే ఎల్ జి పొలిమర్స్ గ్యాస్ ప్రమాదంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బాధితులకు అందించిన సహాయాన్ని ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నరు,కామ్రేడ్ అత్తిలి విమల సిపిఐ, సిపిఎం ఎల్ న్యూ డెమోక్రసీ,కాంగ్రెస్ పార్టీ ల వుమ్మడి అభ్యర్థిగా పోటీచ్చేస్తున్నారు,వైసిపి టీడీపీ అభ్యర్థులు ఇరువురు ఒకే సామాజిక వర్గనికి చెందిన వారు కావడం విశేషం,భీమిలి నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్,టీడీపీ అభ్యర్థిగా ప్రస్తుత ఉత్తర నియోజకవర్గ సిట్టింగ్ ఎమ్మెల్యే అనకాపల్లి మాజీ పార్లమెంటు మరియు శాసనసభ్యులు గంటా శ్రీనివాస్ రావు పోటీచేస్తున్నారు,ఇరువురు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు అగుటవలన ఇద్దరి మధ్య గట్టి పోటీ నెలకొనివుంది,కొంత గెలుపు యెడ్జ్ టీడీపీ వైపు వున్న చివరికి వచ్చేసరికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ అభివృద్ధి పదకాలే తమ అభ్యర్థిని గెలిపిస్తాయి అనే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు వైసిపి కార్యకర్తలు,ఉత్తర నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థిగా కే కే రాజు,యండియె కూటమి టీడీపీ బీజేపీ జేయశ్చి పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా విష్ణుకుమార్రాజు,పోటీపడుతున్నారు,2019 ఎన్నికలలో వైసిపి అభ్యర్థి కే కే రాజు టీడీపీ అభ్యర్థి గంట శ్రీనివాసరావు పై స్వల్ప మెజారిటీ తేడాతో ఓటమి చెందారు,,ప్రచారంలో రెండు పార్టీల అభ్యర్థులు భారీ ర్యాలీలు నిర్వహిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు,ఇదే నియోజకవర్గంలో జై భారత్ పార్టీ అభ్యర్థిగా మాజీ సీబీఐ అధికారి లక్ష్మి నారాయణ పోటీ పడుతున్నారు,,ఇప్పటికే పలు దఫాలు నియోజకవర్గంలో ప్రచారం చేసారు,,తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెబుతున్నారు,, పెందుర్తి నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు బీజేపీ టీడీపీ జనసేనాకూటమి అభ్యర్థిగా పోటీ చేస్తుండగా,ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నపురెడ్డి ఆదిప్ రాజ్ వైసిపి పార్టీ అభ్యర్థిగా పొగిచేస్తున్నారు,ప్రచారంలో కొంత వెనుకబడి వున్న మొన్న నియోజకవర్గంలో జరిగిన మేము సైతం బస్ యాత్ర తరువాత పరిస్థితి లో చాల మార్పు వొచ్చినట్లుగా కనిపిస్తుంది,,విశాఖ లోక్సభ అభ్యర్థులుగా టీడీపీ తరపున భరత్,వైసిపి తరపున బొబ్బిలి సిట్టింగ్ యంపి బొత్స ఝాన్సీ,కాంగ్రెస్తరపునసత్యరెడ్డిపోటీపడుతున్నారు,,

ప్రధాన పోటీ టీడీపీ వైసిపి ల మధ్య జరగుతాది,,కాంగ్రెస్ అభ్యర్థి సత్యారెడ్డి పోటీ కేవలం నామమాత్రం గా వుండే అవకాశం వుంది,,వైజాగ్ స్టీల్ ప్లాంట్ అంశం,వైజాగ్ రైల్వే జోన్ అంశాలు ప్రధాన అంశాలుగా వున్నాయి,,గత ఎన్నికల లో టీడీపీ అభ్యర్థి భరత్ వైసిపి అభ్యర్థి యం వి వి సత్యనారాయణ చేతిలో స్వల్ప మెజారిటీ తో ఓడిపోయారు,,ఇప్పుడు మరల టీడీపీ అభ్యర్థిగా పోటీపడుతున్నారు,,బొత్స ఝాన్సీ అభ్యర్థిత్వం పై మొదట్లో ప్రజల వద్దనుంచి పార్టీ కార్యకర్తలు నాయకులు వద్ద నుంచి కొన్ని రకాల సందేహాలు వ్యక్తం అయిన ఇప్పుడు కొంత మేర పరిస్థితి బొత్స ఝాన్సీ కీ అనుకూలించినట్ల గా వుంది,,తాను పాల్గొన్న ప్రతి కార్యక్రమాల్లోనూ ఎన్నికల ప్రచారం లోని తాను వైజాగ్ వాసిననీ పేర్కొంటున్నారు,,

# 48వ వార్డు పల్నాటి కాలనీ ఇంటింటా ప్రచారంలో గంకల కవిత అప్పారావు

## కూటమితో అన్ని వర్గాల వారికి సంక్షేమం - సమ న్యాయం

జనసముద్రం న్యూస్, కప్పరాడ,విశాఖపట్నం,ఏప్రిల్29,

కూటమితో అన్ని వర్గాల వారికి సంక్షేమం – సమ న్యాయం అని 48వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు అన్నారు.విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వ వార్డులో టిడిపి,బీజేపీ మరియు జనసేన పార్టీలు బలపరిచిన ఏమ్మెల్యే అభ్యర్థి విష్ణు కుమార్ రాజుకు,ఎమ్ పి అభ్యర్థి శ్రీ భరత్ విజయాన్ని కాంక్షిస్తూ 48వ వార్డులో 48వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు 48వ వార్డులో గల 218వనెంబర్బూత్ లో తెలుగుదేశం,జనసేన,బీజేపీ నాయకులు,కార్యకర్తలతో కలిసి సోమవారం నాడు విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా 218వ నెంబర్ బూత్ లో ఇంటింటికి వెళ్లి టిడిపి,బీజేపీ మరియు జనసేన పార్టీలు బలపరిచిన ఏమ్మెల్యే అభ్యర్థి విష్ణు కుమార్ రాజుకు కమలం



గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని,ఎమ్ పి అభ్యర్థి శ్రీ భరత్ కు సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని,ఇంటింటికి కర పత్రాలు పంపిణి చేసి అభ్యర్థించారు.ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ కూటమితోనే భవిష్యత్తుకు భరోసా అని,నగర అభివృద్ధి కూటమి అభ్యర్థులతోనే సాధ్యమని,జగన్ పాలనపై ప్రజల్లో తిరుగుబాటు ప్రారంభమైందని,కూటమి అధికారంలోకి వస్తే అప్పులు చేయాల్సిన అవసరం లేదని అన్నారు.కూటమి అభ్యర్థులను గెలిపిస్తే వారి సహాయంతో కొండవాలు ప్రాంతంను మరింత అభివృద్ధి చేసి చూపిస్తా అని,అరాచకపు ప్రభుత్వంనకు స్వస్తి పలికే సమయం వచ్చిందని, రాష్ట్రం అంత కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధంగా ఉందని,రాష్ట్ర అభివృద్ధి కూటమితో మాత్రమే సాధ్యమని గంకల అన్నారు. ప్రజలు రానున్న రోజులలో కూటమి గెలుపునకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ,టీడీపీ,జనసేన నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు పత్రాలు సృష్టించి భూమిని కబ్జా చేయాలని చూస్తున్న వ్యక్తి అరెస్ట్

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

సుద్దాల వెంకటస్వామి తండ్రి దుర్గయ్య చొప్పదండి అనునతడు 2010 సంవత్సరంలో చొప్పదండి గ్రామస్థుడైన పెద్దల్లి గట్టయ్య అనువారి నుండి సర్వేనెంబర్ 439 440 441లో రెండు గంటల భూమిని కొనుగోలు చేసినాడు. తన అవసరాల నిమిత్తం 2016 సంవత్సరంలో రామడుగు కు చెందిన వైద్యుల మహేందర్ రెడ్డి అనునతనికి అమ్మి రిజిస్ట్రేషన్ చేసినాడు ఆ తరువాత అట్టి భూమి పలు రిజిస్ట్రేషన్ ల తర్వాత చొప్పదండి కి చెందిన వల్లాల కృష్ణా హరి అనునతుడు కొనుగోలు చేసినాడు అతను అట్టి భూమి మోకాపై వెళ్ళుటకు ప్రయత్నిస్తుండగా నిందితుడు సుద్దాల వెంకటస్వామి కృష్ణ హరి అనునతన్నిమోకాపైరానీయకుండా భయభ్రాంతులకు గురి చేస్తూ తాను అమ్మిన భూమిని మరియు దానిని అనుకొని ఉన్న 442 సర్వే నెంబర్ లోని రెండు గంటల భూమిని కబ్జా చేసి మొత్తం 484 గజాలు భూమిని తన భార్య సుద్దాల తరుణి పేరుతో 2007 సంవత్సరంలో తన భార్య పేరు మీద గ్రామపంచాయతీ రికార్డుల్లో ఎలాంటి గృహ నిర్మాణం చేయకుండా తప్పుడు దృవపాత్రాలతో దొంగ(తప్పుడు దారిలో) ఇంటి నెంబర్ పొంది కబ్జా చేసినాడు. అట్టి భూమిని కొనుగోలు చేసినటువంటి వ్యక్తులు ఎవరు వెళ్లిన వాళ్లని భయభ్రాంతులకు గురి చేస్తూ అట్రాసిటీ కేసులు పెడతానని బెదిరిస్తున్నాడు. కావున ఆల్రెడీ అమ్మిన భూమిని తన దానిని అనుకొని ఉన్న మరో రెండు గుంటల భూమిని ఎలాగైనా కబ్జా చేయాలని ఉద్దేశంతో గ్రామపంచాయతీ రికార్డులను ఫోర్జరీ చేసి తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి పలువురికి డబల్ రిజిస్ట్రేషన్లు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతానని బెదిరింపుల గురి చేస్తున్నాడని చొప్పదండికి చెందిన వల్లాల కృష్ణ హరి ఫిర్యాదు మేరకు సుద్దాల వెంకటస్వామి అతని భార్య సుద్దాల తరుణిలపై కేసు నమోదు చేసి విచారణ అనంతరం ఆరోపణలను రుజువు కావడంతో సోమవారం రోజున సుద్దాల వెంకటస్వామిని తన ఇంటినందు అరెస్టు చేసి రిమాండ్కు తరలించనైనది.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



## మూడు మండలాల్లో కని విని ఎరగనివిధముగా "ఎన్డీఏ కూటమి "అభ్యర్థులు, నాయకులు, ప్రచారం

### .నియోజకవర్గంలోని మారుమూల పల్లెల నుండి, పట్టణాల వరకు,.. ఏ ఇంట చూసినా "ఎన్డీఏ కూటమికి".. మద్దతుదారులే...

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
రిపోర్టర్ ఏప్రిల్ 29 జన సముద్రం

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో చిట్వేల్ మండలం, నాగవరం పంచాయితీలో ,పి.హరిజనవాడ,చొప్పవారిపల్లి, పాయలవారిపల్లి, కాసం హరిజన వాడ, రెడ్డివారిపల్లి, ఊపరపల్లి, అలిశెట్టిహరిజనవాడ,N.వడ్డేపల్లి, తిరుమలశెట్టిపల్లి, దేవరాయపల్లి, దేవరాయపల్లి అరుంధతివాడ "డోర్ టు డోర్ " ప్రచారం లో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించి గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ ని మరియు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరిన అన్నపూర్ణాదేవి ముక్కా వరలక్ష్మి వారు ఈ కార్యక్రమంలో చిట్వేల్ మండల నాయకులు, కూటమి నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ సంగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు



**ఇంటింటి ప్రచారం**

**మాకు పోటీ లేదు మా గ్లాసు గుర్తుకు ఎదురు లేదు**

పుల్లంపేట దొండ్లోపల్లి పంచాయతీ ,కొమ్మనవారిపల్లి ,వల్లూరిపల్లి పంచాయతీ లలో డోర్ టు డోర్ ప్రచారం లో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించి గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ ని మరియు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని కోరిన ,కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్ ,ఈ కార్యక్రమంలో, కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రైల్వే కోడూరు మండలంలో.. కోడూరు మండలం, ఉలగడ్డ పోడు గ్రామపంచాయతీ, వడ్డేపల్లి, ఉడుమువారిపల్లి, కాపు పల్లె, ఎగవ పల్లె, పగడాలపల్లి, అరుంధతి వాడ, హరిజనవాడ, గ్రామపంచాయతీలో డోర్ టు డోర్ ప్రచారంలో భాగంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థికి అరవ శ్రీధర్ కి గాజు గ్లాస్ గుర్తుకు ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కి తామర పువ్వు గుర్తు మీద ఓటు వేయాలని "ముక్క శిరీష రెడ్డి వారు" ఇంటింటి ప్రచారంలో పాల్గొని చెప్పుకొచ్చారు

ఈ కార్యక్రమానికి బిజెపి, తెలుగుదేశం, జనసేన, నాయకులు, కార్యకర్తలు అభిమానులు ,పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయడమైనది

## నేషనల్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట ఎంపీ అభ్యర్థిగా "ఎస్కే బాషిక్ " కోడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా "గోశాల దేవి"

### రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా "ఎస్కే బషీక్"...! మంచి నాయకుడినే మాకు ఇచ్చిందంటూ "గోశాల దేవి" చెప్పుకొచ్చారు..

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
రిపోర్టర్ ఏప్రిల్ 29 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రాజంపేట నేషనల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థిగా ఎస్కే బాషిక్ ని.. ఏపీ సి సి వైఎస్ షర్మిల రెడ్డి నిర్ణయించి బీఫామ్ ఇవ్వడం జరిగినది, రాజంపేటలో నామినేషన్ వేసిన తరువాత ఎంపీ పరిధిలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గాలు... సుడిగాలి పర్యటన చేసి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకులతోనూ, కార్యకర్తలతోనూ మాట్లాడుతూకలిసికట్టుగాఅందరమునియోజకవర్గం లోని ఎమ్మెల్యేలను ఎంపీ అభ్యర్థి అయిన నన్ను గెలిపించవలసిందేగా చెప్పుకొచ్చారు అంతేగాక రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా నేషనల్ కాంగ్రెస్ పార్టీ గోశాల దేవుని నిర్ణయించడం జరిగినది రైల్వే కోడూరులో కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ఓపెన్ చేసి మొదటిసారిగా ఎంపీ అభ్యర్థి అయినటువంటి ఎస్ కే బాసిక్ ను ఆహ్వానించి ప్రెస్ మీట్ ఇవ్వడం జరిగినది నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ ఈ



కాన్స్టెన్సీ లో ప్రతి ఒక్క గ్రామాన్ని ప్రతి మండలాన్ని ఆంధ్రప్రదేశ్లో ఉన్నటువంటి అన్ని జిల్లాలు చెప్పుకునే విధంగా మన అన్నమయ్య జిల్లాలో నేను చేస్తాను నాకు ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ చెప్పుకొచ్చారు అదేవిధంగా గోశాల దేవి మాట్లాడుతూ నన్ను నమ్మి రాహుల్ గాంధీ మరియు వైయస్ షర్మిలమ్మ వారు నాకు రైల్వే కోడూరు నియోజకవర్గం రెండో తూరి కూడా నా మీద నమ్మకంతో నాకు నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీఫామ్ ఇవ్వడం జరిగినది, వాళ్ళు పెట్టుకున్న నమ్మకాన్ని నేను వమ్ముచేయను అని, ప్రజలకు సేవ చేస్తానని చెప్పి నియోజకవర్గము నుంచి గెలిపించుకుని వాళ్లకు గిఫ్ట్ గా ఇస్తానని చెప్పుకొచ్చారు,

ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అభ్యర్థి గోసాల దేవి ,మరియు ఎంపీ అభ్యర్థి అయినటువంటి ఎస్కే బాషిక్ ,అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు అలా బకాష్ ,రైల్వే కోడూరు మండల అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ అహ్మద్, ఓబులవారిపల్లె మండల అధ్యక్షుడు హరికృష్ణ రెడ్డి, చిట్వేల్ మండలం అధ్యక్షుడు చల్ల శ్రీను, పుల్లంపేట మండల అధ్యక్షుడు సింగమల రమేషు, పెనగలూరు మండల అధ్యక్షుడు వెంగయ్య, మరియు రాష్ట్ర నాయకులు శాంతయ్య నియోజకవర్గం లోని కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది...

## నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

జనసముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 29

నాంపల్లి మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నక్క సునంద ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది మన మునుగోడు ముద్దుబిడ్డ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సూచనమేరకు ఇంచార్జ్ మునుగోడు నియోజకవర్గ పబ్బు రాజు గౌడ్ మరియు నాంపల్లి మండల ఇన్చార్జ్ ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో దిశా నిర్దేశం గురించి చెప్పడం జరిగింది అందులో భాగంగా మన అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని చెయ్యి గుర్తుకు ఓటేసి మన ప్రియతమ నాయకులు మునుగోడు ముద్దుబిడ్డ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మన నాంపల్లి మండలం నుంచి నాలుగు లక్షల మెజార్టీ పరంగా తీసుకుపోవాలని అన్నారు మండల సీనియర్ నాయకులకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరిగిందన్నారు, ఈ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి, ఒక్క అవకాశం కూడా ఇవ్వొద్దన్నారు, గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ చేసిన దొంగ హామీలను మోసాలను ప్రజలకు తెలియజేయాలన్నారు, కెసిఆర్, మోడీ, కలిసి రాష్ట్రాన్ని దేశాన్ని పెత్తందారులకు కొమ్ము కాస్తుంది అన్నారు, బడుగు బలహీన వర్గాల పార్టీ ఏదైనా ఉందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు, భువనగిరి నియోజకవర్గం నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డినీ 4 లక్షల మెజార్టీతో





గెలిపించాలనిమే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల రణరంగం కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కంకణ బద్ధులై చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు పని చేయాలని మునుగోడు నియోజకవర్గ నాంపల్లి మండల నుండి బారి మెజార్టీ తెస్తాం అని మండల సీనియర్ నాయకులు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జెడ్పిటిసి ఏవి రెడ్డి. జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్లరఘుపతి రెడ్డి. జిల్లా కాంగ్రెస్ నాయకులు పూల వెంకటయ్య. కుంభం కృష్ణారెడ్డి. మండల వైస్ ఎంపీపీ పానగంటి వెంకన్న రజిని సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి. మండల నాయకులు పెద్దిరెడ్డి రాజు సంజీవరెడ్డి. గజ్జల శివారెడ్డి. శీలం జగన్మోహన్ రెడ్డి. మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ము బిక్షం. ఎస్కే గఫర్. నాంపల్లి మండల టౌన్ అధ్యక్షులు పానగంటి వెంకటయ్య గౌడ్..దుర్గయ్య. గాదపాక రాజు పూల యాదగిరి. మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుమార్. టిపిసిసి సోషల్ మీడియా నాంపల్లి మండల కో ఆర్డినేటర్ ముదిగొండ సైదయ్య. సోషల్ మీడియా మండల టౌన్ కోఆర్డినేటర్ కాంశెట్టి యాదయ్య లిటిపిసిసి సోషల్ మీడియా మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క గ్రామాలలో ఉన్నటువంటి సోషల్ మీడియా కార్యకర్తలను గుర్తించి వారికి సహకరించాలని అన్నాడు. తెలంగాణ ప్రభుత్వం రావడానికి సోషల్ మీడియా కీలక పాత్ర పోషించిందని రానున్న రోజుల్లో రాజకీయాలలో సోషల్ మీడియా చాలా కీలకమని అన్నాడు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు అన్ని గ్రామాల సంబంధించిన తదితర ముఖ్య నేతలు.కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు

### టీడీపీ లోకి చేరిన వైసీపీ పార్టీకి చెందిన 100 కుటుంబాలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 29, పల్నాడు జిల్లా,
మాచర్ల నియోజకవర్గం, రెంటచింతల.

రెంటచింతల మండలంలోని పాల్వాయి గ్రామానికి చెందిన సర్పంచ్ మందలపు విజయలక్ష్మి తనయుడు మందలపు హనీమిరెడ్డి పోల గాని బ్రహ్మ ఆధ్వర్యంలో వైసీపీ పార్టీకి చెందిన 100 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు సత్తెనపల్లి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ మాచర్ల ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి వీరిని పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు పార్టీ లో చేరిన వారిలో వైసిపి ముఖ్య నేత పాలవాయి సొసైటీ మాజీ అధ్యక్షులు తేలుకుట్ల కోటిరెడ్డి ఉన్నారు పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కలిగిస్తానని వారి సామాజిక అభివృద్ధికి కృషి



చేస్తానని అన్నారు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రతి కుటుంబంలోని ఆర్థిక అభివృద్ధి కనిపిస్తుందని భవిష్యత్తులో మన రాష్ట్రం బాగుండాలంటే ఈ రాక్షస పాలన పోయి మళ్లీ చంద్రబాబు గారిని సీఎం చేసుకోవాలని అన్నారు.

## ఇండియా కూటమి ఎం.పీ. అభ్యర్థి పి.అప్పల నరసయ్యను గెలిపించాలని ప్రచారం. సి.పి.ఎం. పార్టీ.

జనసముద్రం న్యూస్.
పాచిపెంట మండలం. తేదీ: 29 ఏప్రిల్ 2024.

ఇండియా కూటమి కాంగ్రెస్,సి.పి.ఐ, సి.పి.ఎం, ఆమ్ ఆద్మీ, వాంపక్ష పార్టీలు బలపరిచిన అరుకుపార్లమెంట్ అభ్యర్థి పాచిపెంట అప్పలనరస గెలుపును కాంక్షిస్తూ పాచిపెంట మండల కేంద్రంలో సి.పి.ఎం.పార్టీ నాయకులు కోరాడ ఈశ్వరరావు, సుర్రు రామారావు ప్రచారం చేయడం జరిగింది.దేశానికి ప్రమాదకరమైన బి.జె.పి.ని ఓడించాలంటే బి.జె.పి.కి సపోర్ట్ చేసిన అన్ని పార్టీలను ఓడించాలని లౌకిక శక్తులను భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజలందరిదని అందువలన ప్రజల సమస్యలపై నిత్యం పనిచేస్తున్న సి.పి.ఎం పార్టీ అభ్యర్థి అరకు పార్లమెంట్ లోక్సభ అభ్యర్థి పి అప్పలనరస ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను, కార్పొరేట్లకు అమ్మకాలకు పెట్టిందని ఇప్పుడు గిరిజన ప్రాంతం ఖనిజ సంపదన తరలించడానికి కొండలను కార్పొరేట్లకు అప్పగించాలని ఆదాని కంపెనీకి అప్పజెప్పాలని మోడీ ప్రభుత్వం చూడటం దుర్మార్గమని ఎర్రజెండా నాయకత్వంలో అటవీ హక్కుల చట్టం, ఉపాధి హామీ చట్టం, విద్య హక్కుల చట్టం అనేక వ్యవసాయ



చట్టాల్ని సాధించుకోవడం జరిగిందని ఈ చట్టాలన్నింటిని పోరాడి సాధించుకున్న హక్కుల్ని కాలరాస్తూ మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు అప్పచెప్పుతోందని కావున బి.జె.పి.కి సహకరించిన అన్ని పార్టీలను ఓడించాలని ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థి లోక్సభ అభ్యర్థి అప్పలనరస ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్లో మన ప్రజావానిని వినిపించాలని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## వృద్ధుల దివ్యాంగుల దాహం తీర్చుటకు బోరు పైపులు విరాళం అందించిన దాతలు రంపా. బాలిరెడ్డి,ముక్కా. రూపేష్ రెడ్డి

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 29

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ముక్కావారిపల్లె గ్రామపంచాయతీ ముక్కా వారి పల్లి వాస్తవ్యులు. ప్రస్తుతం రాజంపేట పట్టణం నివాసులు గొప్ప దాన గుణం కలిగిన దాత రంపా బాలిరెడ్డి. సబర్షిబుల్ మోటర్ బోరు పైపులను ఐదు పైపులను విరాళముగా అందించిన దాతజీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు వృద్ధులు దివ్యాంగులు బాలబాలికలు మంచినీటికి కటకట వాట్సప్ గ్రూపుల ద్వారా తెలుసుకున్న మంచి దయా హృదయం కలిగిన దాత రంపా బాలిరెడ్డి 5 పైపులను ఆశ్రమం నకు అందించారు అలాగే ఓబులవారిపల్లి మండలం కొర్లకుంట గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ముక్కా .రూపేష్ రెడ్డి వాట్సప్ గ్రూపుల ద్వారా భూగర్భ జలం అడుగంటి మంచినీటికి ఇబ్బంది పడుతున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నకు రెండు పైపులను విరాళముగా అందించారు విరాళముగా పైపులను అందించిన గొప్ప మనసున్న దాతలకు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమ బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## మాల మహానాడు రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గా నియమితులైన నాగటి జోసెఫ్ మౌర్య


దామరచర్ల మండలం.ఏప్రిల్ 29.(జనసముద్రం న్యూస్):

హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు,అనంతరం తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ గా నాగటి జోసెఫ్ మౌర్య ని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి వారి చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్,గుడిమల్ల వినోద్,నల్లాల పలకరాజు,బరిగెల వెంకటస్వామి,టీ అనిల్,మాల మహానాడు దేవరకొండ డివిజన్ అధ్యక్షులు ఏకుల




సురేష్,చింతపల్లి కాశీనాథ్,లలిత తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో అకస్మాత్తుగా చెల్లరేగిన మంటలు



యాదాద్రి భువనగిరి జిల్లా. 29,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరిలోని జింఖాన గూడ కాలనీ శివారులో అకస్మాత్తుగా మంటలు చిలరేగాయి.విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు.ప్రమాదంలో రెండు గడ్డివాములు దగ్ధమైనట్లు స్థానికులు తెలిపారు.ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భారత ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఓటర్లదే

జనసముద్రం న్యూస్ జమ్మికుంట (టౌన్ )
ప్రతినిధి: 29, ఏప్రిల్

ఈరోజు మీడియా సమావేశంలో ప్రముఖ వ్యాపారి సామాజికవేత్త ఎం శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ "భారతదేశంలో ప్రజాస్వామ్యం ఓటర్ల బాధ్యత" అనే అంశంపై మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికిఎం.శ్రీనివాస్కుమార్అధ్యక్షతప్రసంగించారు.న్యాయవాదులువక్తలుగావిచ్చేసిప్రసంగించారు .

ప్రస్తుత భారత ప్రజాస్వామ్య పరిస్థితి గురించి ఆందోళనలు వ్యక్తం చేశారు, ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని నిర్మాణంలో ఓటర్లు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అవినీతి రహిత ప్రభుత్వా నిర్మాణంలో ఓటర్లదే కీలక బాధ్యత అని %వీ% శ్రీనివాస్ కుమార్ వివరించారు. ప్రతి ఒక్క ఓటరు నీతిగా నిజాయితీగా న్యాయంగా ధర్మబద్ధంగా వ్యవహరించి ప్రజా సమస్యలపై అవగాహన కలిగి స్థానిక సమస్యలపై తెలిసి ఉండి ప్రజల పక్షాన చట్టసభలో తన గళం వినిపించే వ్యక్తిని ఎన్నుకోవాలని నిజాయితీగా ప్రజలకు సేవ చేసే వ్యక్తిని ఎన్నుకోవాలని వివరించారు. డబ్బులు, కానుకలను పంచే, తైలాలకు లోబరుచుకునే వ్యక్తులను ఓడించాలని వివరించాడు. వ్యక్తులను భారత గణతంత్రం పౌరులకు సామాజిక-ఆర్థిక సమానత్వం అందించాల్సిన బాధ్యత గుర్తు చేశారు. భారత ప్రజాస్వామ్య రాజ్యాంగ విలువలను విచ్ఛిన్నం చేయడానికి పాలు పడే పార్టీలను ప్రయత్నాల కు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు. భావప్రకటనా స్వేచ్ఛకు కాపాడుకోవాల్సిన బాధ్యతను గుర్తు చేశారు. సామాజిక-ఆర్థిక అసమానతలను పరిష్కరించడానికి అత్యవసర అవసరాన్ని నొక్కిచెప్పారు.



అంతేకాకుండా, ప్రజాస్వామ్యం యొక్క నిజమైన సారాంశం సమానత్వం, సంపద పంపిణీ, బలమైన ప్రతిపక్ష పార్టీలు , చట్టం నిష్పక్షపాతంగా మరియు రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండటమే నిజమైన ప్రజాస్వామ్యమని వివరించారు. ప్రజల సంక్షేమానికి సామాజిక, ఆర్థిక ప్రజాస్వామ్యం అనివార్యమని తెలియజేశారు.

రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామిక ప్రాథమిక హక్కుల ప్రాథమిక చట్టాలు పరిరక్షణ లక్ష్యంగా పాల్గొనాలని వక్తలు పిలుపునిచ్చారు. ప్రజల శ్రేయస్సు మౌలిక సదుపాయాలు కనీస అవసరాలు కొరకు మద్దతు కూడగట్టడంలో సంప్రదాయ మరియు సోషల్ మీడియా కీలక పాత్రను వారు నొక్కి చెప్పారు.రాజ్యాంగాన్ని పరిరక్షించడం మరియు ప్రజాస్వామ్యాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఓటర్లను చైతన్యపరచడం ఓటర్ శాతం పెంచడం చట్టనికి రాజ్యాంగా నికి, విలువలు కలిగిన వ్యక్తులను ఎన్నుకోవటం ముఖ్య ఉద్దేశమని వక్తలు వివరించారు.